Published from Ananthapuramu


RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 Vol.No.02 | సంచిక:260 Issue No.260 | బుధవారం Wednesday | జూన్ 11, 2025 11 June 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ Editor: K.Purushothamakumar | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# తుఫాను ముప్పు తప్పేలా ముందుగానే సాగునీరు




**-ఖరీఫ్ పంట ప్రణాళిక పక్కాగా అమలు**
**-365 రోజుల్లో 3 పంటలు పండించేలా చర్యలు**
**-నరేగా నిధులతో వరిపొలాల గట్లు వెడల్పు...**
**అంతరపంటలతో అధిక లాభాలు**
**-35 లక్షల మెట్రిక్ టన్నులకు ఎరువుల వినియోగం తగ్గాలి**
**-వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు. అధికారులు ఈ మేరకు వివరాలను మంగళ వారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్య మంత్రికి తెలిపారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని, జూలై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా... వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని, కందుల సాగుమాత్రం పెరిగిందని, వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికా రులు చెప్పారు. 20 ఏళ్లల్లో 14 తుఫాన్లు : గత 20 ఏళ్లుగా పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ 14 తుఫాన్లను ఎదుర్కొంది. వీటిలో 5 తుఫాన్లు అక్టోబర్‌లో, 6 తుఫాన్లు నవంబర్‌లో, 3 తుఫాన్లు డిసెంబర్‌లో రాష్ట్రంపై ప్రభావం చూపాయి. అక్టోబర్‌లో వచ్చే తుఫాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాలకు నష్టం కలిగించాయి. ఇక నుంచి ఏటా 3 పంటలు 365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

మిగతా 2లో



## ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

-యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో వేగంగా విచారణ పూర్తి చేయాలని ఆదేశం
-పక్కాగా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో కఠిన శిక్షలు పడేలా చూడాలన్న సీఎం
-పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా...గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలన్న ముఖ్యమంత్రి
-రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సిఎంకు వివరించిన డీజీపీ, ఉన్నతాధికారులు
-ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో తీసుకురావాలన్న సిఎం చంద్రబాబు

2

## అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు.. జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం

అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజు
ఎన్‌సీడబ్ల్యూ సుమోటోగా కేసు నమోదు, డీజీపీకి లేఖ
మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్
మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యూ చర్యలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్ డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు.అమరావతి ప్రాంతంలో ఉద్యమిస్తున్న మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు అనుచితంగా మాట్లాడారంటూ వచ్చిన ఆరోపణలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది.

మిగతా 2లో

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



అమరావతి మహిళలపై సాక్షి చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

మిగతా 2లో

## సోమిరెడ్డిపై అసభ్య పోస్టుల కేసు .. కాకాణికి 14 రోజుల రిమాండ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గుంటూరు సీఐడీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై మంగళగిరిలో కాకాణిపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీంతో పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో కాకాణిని సీఐడీ అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు. కాగా, గతంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి ఆయన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ కాకాణిపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మేకల నరేంద్ర అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. పీటీ వారెంట్‌పై కాకాణిని విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకుని నెల్లూరు నుంచి భారీ భద్రత నడుమ మంగళగిరికి తరలించారు. గుంటూరులోని కోర్టులో మాజీ మంత్రిని హాజరుపరిచారు.

## రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు

సీఎం చంద్రబాబుకు మద్దతిస్తున్నారన్న రోజా వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం
రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పీసీసీ చీఫ్
తనకు, విజయమ్మకు వైకాపా అక్రమ సంబంధాలు అంటగట్టిందని ఆవేదన
రక్త సంబంధమే తనపై విష ప్రచారం చేసిందని వ్యాఖ్య
విజయమ్మను పార్టీ నుంచి పంపినప్పుడే వైసీపీ పతనం మొదలైందని విమర్శ
రాష్ట్ర సమస్యలపై పోరాటాలకే తన మద్దతు ఉంటుందని స్పష్టం




2

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజులు రిమాండ్ ..గుంటూరు జైలుకు తరలింపు

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-

సాక్షి ఛానల్ చర్చలో అమరావతి ప్రాంతంపై, అక్కడి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్టయిన జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు జూన్ 24 వరకు మంగళగిరి కోర్టు రిమాండ్ విధించింది. సాక్షి టీవీలో అసభ్య వ్యాఖ్యలపై మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదుతో తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ1గా కృష్ణంరాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాసరావు, ఏ3గా సాక్షి టీవీ యాజమాన్యాన్ని పేర్కొన్నారు.సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్టు చేసి గుంటూరు నల్లపాడు తరలించారు. మంగళగిరి న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఛానల్‌లో జరిగిన చర్చకు సంబంధించిన వీడియోలను న్యాయమూర్తి ఎదుట ప్రదర్శించారు. రిమాండ్ విధించాలని పోలీసులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే కొమ్మినేనిపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం సెక్షన్లను న్యాయమూర్తి తొలగించారు. ఈ వ్యవహారంలో ఆ సెక్షన్లు వర్తించవన్నారు. అనంతరం కోర్టు కొమ్మినేనికి రిమాండ్ విధించింది.

మిగతా 2లో

## యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!: నారా లోకేశ్

**విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవంనాడు ప్రపంచ రికార్డు లక్ష్యం**
**5 లక్షల మందితో యోగా కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరు**
**ఏర్పాట్లపై మంత్రి నారా లోకేశ్ ఉన్నతస్థాయి సమీక్ష, అధికారులకు దిశానిర్దేశం**
**ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. మేర యోగా ప్రదర్శన**
**పౌరుల సౌకర్యార్థం భారీగా రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి**
**రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపు**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం ద్వారా ఒక చారిత్రాత్మక ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానుండటంతో, ఏర్పాట్లపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టం కోసం యావత్ ప్రపంచం విశాఖ వైపు చూస్తోందని, అధికారులు పూర్తి పట్టుదల, నిబద్ధతతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు

మిగతా 2లో

# డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం చెల్లవు చంద్రబాబూ..!

**రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయింది**
**మీరు వచ్చాక విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం**
**వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం చెల్లవంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి చంద్రబాబును హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు, జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్టు, సాక్షి కార్యాలయాలపై పచ్చమూకల దాడిని ఖండిస్తూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతలో పోస్టు చేశారు.

ఎక్స్ వేదికగా వైయస్ జగన్..



చంద్రబాబు గారూ.. అనని మాటలను సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారికి ఆపాదిస్తూ, వాటిని వక్రీకరించి విషప్రచారం చేసి, ఆయన్ను అరెస్టు చేయడమే కాకుండా సాక్షి యూనిట్ ఆఫీసులమీద ఒక పథకం ప్రకారం దాడులు చేయించారు. ఈ అరాచకానికి మహిళల గౌరవం అనే ముసుగు తొడిగి ఎక్కడికక్కడ విధ్వంసం చేస్తూ ఆటవికంగా వ్యవహరిస్తున్నారు. కోడలు మగపిల్లాడిని కంటే అత్త వద్దంటుందా? అని మీరు, ఆడపిల్ల కనిపిస్తే ముద్దైనా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అని మీ బావమరిదిగారు గతంలో అన్న మాటలు చూస్తే.. మీకు మహిళల మీద ఎంతటి గౌరవం ఉందో తెలుస్తుంది. చంద్రబాబు గారూ.. రాష్ట్రంలో మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయింది. ఈ ఏడాది పాలనలో మహిళలు, బాలికల పట్ల మీకు ఎలాంటి చిత్తశుద్ధిలేదని తేలిపోయింది. అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుకునే తమ కూతురు తన్మయి కనిపించకుండా పోయిందని తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే, 6 రోజుల తర్వాత ఆ అమ్మాయి దారుణంగా హత్యకు గురై శవమై కనిపించింది. కనిపెట్టడానికి మీకు, మీ యంత్రాంగానికి చేతకాలేదు. శ్రీ సత్యసాయి జిల్లా, రామగిరి మండలం, ఏడుకుర్రాకులపల్లెలో 9వ తరగతి విద్యార్థినిపై 6 నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి 14 మంది అత్యాచారం చేస్తే, బాధితురాలు ఫిర్యాదు చేయనీయకుండా భయపెట్టారు, నేరం చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం మీకు చేతకాలేదు.

మిగతా 2లో

ప్రజాభూమి

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజులు రిమాండ్

మొదటిపేజీ తరువాయి

ఆ విషయాలు నాకు బాగా తెలుసు: అయితే కొమ్మినేని తరపున వాదనలు వినిపించిన మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి రిమాండ్ సరికాదన్నారు. ఆర్నాబ్ గోస్వామి కేసుని ప్రస్తావించారు. ఆ కేసు వివరాలు సమర్పించాలని న్యాయమూర్తి కోరగా సమయం అడిగారు. మధ్యాహ్న భోజనం తర్వాత మరోసారి కోర్టులో వాదనలు జరిగాయి. మహాభారతంలోని అంశాలను పొన్నవోలు ప్రస్తావించగా తాను వైదిక బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చానని, పురాణాలు మీకన్నా ఎక్కువ తెలుసని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. పొన్నవోలు వాదనల్ని తోసిపుచ్చిన న్యాయస్థానం కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్ విధించింది.బెయిల్ కోసం అక్కడికే వెళ్లండి: బెయిల్ పిటిషన్‌కు అనుమతి ఇవ్వాలని పొన్నవోలు కోరగా హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేస్తున్నట్లు టీవీల్లో వేస్తున్నారు. బెయిల్ కోసం అక్కడికే వెళ్లండని చెప్పారు. గుంటూరు జిల్లా జైలుకు కేఎస్ఆర్‌ను తరలించాలని ఆదేశించింది. తనకు 70ఏళ్లు దాటాయని కింద పడుకోలేనని, పరుపు, దిండు సౌకర్యాలు కల్పించాలని కొమ్మినేని కోర్టుకు విన్నవించారు. ప్రస్తుతం మనుషుల సగటు ఆయుర్థాయం పెరిగిందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## మోడీ 3.0 .. ఏడాది పాలన పూర్తి



ప్రధానిగా నరేంద్ర మోడీ దేశంలో 3.0 పాలన ప్రారంభించి .. ఏడాది పూర్తయింది. 2024లో జరిగిన ఎన్నిక ల్లో వరుసగా బీజేపీ విజయం దక్కించు కుంది. అయితే.. ఇలా బీజేపీ వరుసగా మూడో సారి విజయం దక్కించు కుని పాలనా పగ్గాలు చేపట్టడం.. అనేది ఓ చరిత్ర. ఇప్పటి వరకు కమల నాథులు ఇలా వరుస విజయాలు దక్కించుకున్న చరిత్ర లేదు. ఈ నేపథ్యంలో బీజేపీని వరుసగా అధికారం లోకి తీసుకువచ్చిన ఘనత మాత్రం పూర్తిగా మోడీకే దక్కింది.అయితే.. మూడో సారి విజయానికి కొంత ప్రత్యేకత ఉంది. గత రెండు విజయాలు.. 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరి గానే అధికారం లోకి వచ్చింది.

వాస్తవానికి ఆయా ఎన్నికల్లో కూడా.. ఎన్డీయే కూటమిగానే రాజకీయాల్లో పోటీ చేసినా.. ఒంటరిగా అధికారంలోకి వచ్చేంత బలాన్ని దక్కించుకుని.. పాలన సాగించింది. కానీ.. 2024 కు వచ్చేసరికి మాత్రం ఒంటరి బలం పోయి.. ప్రధానంగా.. ఏపీలోని చంద్రబాబు నేతృత్వంలో కూటమిపైనా.. అటు బిహార్ సీఎం నితీష్ కుమార్‌పైనా ఆధారపడాల్సి వచ్చింది.ఇదిలావుంటే.. ఈ ఏడాది కాలంలో అటు కూటమిని నొప్పించ కుండా.. ఇటు పాలనలో మెరుపులు చూపిస్తూ.. మోడీ ముందుకు సాగు తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కూటమి విషయంలో బిహార్ సీఎం నితీష్ కుమార్.. కప్పల తక్కెడ టైపులో వ్యవహరి స్తారన్న పేరుంది. ఆయన మాటకు, చేతలకు కూడా నిలకడ ఉండదు అయినా.. మోడీ ఆయనతో పొత్తు పెట్టుకుని సమర్థవంతంగా ముందుకు సాగుతున్నారు. కొన్ని చోట్ల తగ్గుతున్నా.. మరికొన్ని చోట్ల పైచేయి సాధిస్తున్నారు.ఇక, విదేశాంగ విధానాల పరంగా పాకిస్థాన్‌పై.. భారత్ పైచేయి సాధించేలా మోడీ వ్యూహాత్మక కార్యాచరణ అద్భుతమేనని చెప్పాలి. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవా దాన్ని ఉపేక్షించేది లేదన్న ప్రచారాన్ని నిజం చేసి చూపించారు.

అదేవిధంగా పాకిస్థాన్‌ను ఎండగట్టే విషయంలోనూ.. దూకుడుగా ఉన్నారు. ఇతర దేశాలతో మైత్రిగా.. మనల్ని విమర్శించే దేశాలకు దూరంగా ఉంటూ వచ్చారనడంలో సందేహం లేదు. ఆయా విషయాలనే బీజేపీ ఇప్పుడు దేశవ్యాప్తం గా ప్రచారం చేస్తోంది.

## తుఫాను ముప్పు తప్పేలా ముందుగానే సాగునీరు

మొదటిపేజీ తరువాయి

వరి రైతు లాభపడేలా చర్యలు : వరి రైతుకు ఆదాయం మరింత పెరిగే మార్గాలు చూడాలని అధికారులకు చెప్పిన ముఖ్యమంత్రి... వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగా త్మకంగా అమలు చేయాలన్నారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్లు వేసేలా అవగాహన కల్పించాల న్నారు. అవసరమైతే ఈ గట్లు నరేగా నిధులతో ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అలాగే వరిపంట మధ్యలో లేదా, పంట చుట్టూ ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగును కూడా ప్రయత్నించాలన్నారు.కొనుగో ళ్లతో పొగాకు రైతుల్లో సంతృప్తి :హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పర్చూరు ఏఎంసీలో ప్రారంభించామని, దీనిపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. హెచ్డీ బర్లీ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. పంటల బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్‌కు సంబంధించిన సేవలను ఇకపై వాట్సప్ ద్వారా రైతులు పొందే అవకాశం కలిగిందన్నారు. రైతులకు ఆఫ్ లైన్, ఆన్ లైన్ లో కూడా వ్యవసాయ విజ్ఞానంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎరువుల వినియోగం తగ్గాలి : 'ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి... భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలి. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలి... ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలి.

రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలి. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలి. ఈ సీజన్‌లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

## అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు.. జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు ముందుండి కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా కమిషన్ గుర్తుచేసింది.ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి వివిధ మీడియా మాధ్యమాల్లో ప్రసారమైన కథనాలను ఆధారంగా చేసుకుని, ఎన్‌సీడబ్ల్యూ ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలుస్తోంది. జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ తన లేఖలో ఆదేశించారు.

## యోగా డే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!: నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

.ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒకే ప్రాంతంలో 5 లక్షల మందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోంది. ప్రధాని మోదీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం మ నం దరి బాధ్యత. ఇది రాష్ట్ర ప్రజలందరి కార్యక్రమం, కాబట్టి రాజకీయాలకు అతీ తం గా అన్ని రాజకీయ పక్షాలు భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. యోగా వల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రధాని మోదీ చెబుతు న్న విషయాన్ని ప్రసార మాధ్యమాలద్వారా విస్తృతంగా ప్రచారంచేయాలని సూచిం చారు.

పకడ్బందీ ఏర్పాట్లు... ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు

ఈ నెల 21న ఉదయం ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున 247 కంపార్ట్‌మెంట్లలో ఈ యోగా కార్యక్రమం జరగనుంది. ఉదయం 6:30 గంటలకు ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం వద్ద ఉన్న ప్రధాన ప్రాంగణానికి ప్రధాని చేరుకుం టారని, అంతకు గంట ముందే ప్రజలంతా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లకు చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. "ప్రజలను వాహనాల నుంచి 600 మీటర్లకు మించి నడిపించవద్దు. వారిని ఇళ్ల నుంచి ప్రాంగణానికి చేర్చడం దగ్గర నుంచి, తిరిగి సురక్షితంగా ఇళ్లకు చేరే వరకు అధికారులదే బాధ్యత. జూన్ 19, 20, 21 తేదీలు చాలా కీలకం. అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని లోకేశ్ స్పష్టం చేశారు. సమావేశానికి ముందు ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి పరిశీలించారు.

అధికారుల సన్నద్ధతపై కృష్ణబాబు వివరణ

రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా జరుగుతున్నాయని తెలిపారు. "ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక గెజిటెడ్ అధికారిని బాధ్యుడిగా నియమించాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని క్యూఆర్ కోడ్ ద్వారా నిర్దేశిత కంపార్ట్‌మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2 గంటల నుంచే అనుమతిస్తాం" అని ఆయన వివరించారు. వాహనాల క్రమబద్ధీకరణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 1200 కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన లోకేషన్లతో పాటు, మరో 18 అదనపు లోకేషన్లలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.కార్యక్రమ నిర్వహణ కోసం 2 వేల మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించామని, వారిని ముందురోజు రాత్రే ఏయూ గ్రౌండ్స్‌కు రప్పిస్తామని కృష్ణబాబు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్‌లను, 1400 బయో టాయిలెట్లను అందుబాటులో ఉంచుతామన్నారు. హాజరయ్యేవారందరికీ మ్యాట్లు, టీషర్టులు ఆయా కంపార్ట్‌మెంట్ల వద్దే అందిస్తామని పేర్కొన్నారు. విశాఖతో పాటు పరిసర జిల్లాల నుంచి ప్రజల కోసం 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధం చేశామని, సచివాలయ ఉద్యోగులకు ప్రజల సురక్షిత రవాణా బాధ్యతలు అప్పగించామని ఆయన వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. హరీంద్రప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

సీఎం చంద్రబాబుకు తాను మద్దతు పలుకుతున్నానంటూ వైసీపీ నేత రోజా చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, రోజాపై నిప్పులు చెరిగారు. రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై, తన తల్లి విజయమ్మపై గతంలో చేసిన దారుణమైన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన చెందారు."రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు. నా రక్త సంబంధమే నా మీద విష ప్రచారం చేసింది. నేను వైఎస్సార్‌కే పుట్టలేదని దారుణంగా ప్రచారం చేశారు.

విజయమ్మకు నేను అక్రమ సంతానం అని కూడా ప్రచారం చేశారు. మీరు చేసిన ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యల వల్ల నేను ఎంతగా మానసిక క్షోభ అనుభవించి ఉంటానో ఆలోచించండి" అంటూ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో తన సోదరుడు కష్టాల్లో ఉన్నారని తెలియగానే, రక్త సంబంధానికి విలువ ఇచ్చి 3,200 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశానని షర్మిల గుర్తుచేశారు. "మీరు మనుషులు కాదు. రక్త సంబంధం గురించి మాట్లాడటానికి మీకు సిగ్గుం డాలి.

విజయమ్మను పార్టీ నుంచి బయటకు పంపిన రోజే మీ పతనానికి పునాది పడింది. ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలని కోరుతున్నాను" అని వైసీపీ నేతలను ఉద్దే శించి షర్మిల ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర సమస్యలపై జరిగే ప్రజా పోరాటాలకు మాత్రమే తన మద్దతు ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల పక్షాన నిలబ డతానని ఆమె పునరుద్ఘాటించారు. షర్మిల వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీ యాంశంగా మారాయి.

## డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం చెల్లవు చంద్రబాబూ..!

మొదటిపేజీ తరువాయి

కొందరు చేస్తున్న అఘాయిత్యాలకు స్కూలుకు వెళ్తున్న బాలికలు గర్భం దాలుస్తున్న పరిస్థితులు చూస్తున్నాం. మీ పాలన మొదటి ఏడాదిలోనే 188 మంది మహిళలు, బాలికలు అత్యాచారాలకు గురైతే, 15 మందిని రేప్ చేసి చంపేశారు. వందలకొద్దీ మహిళలపై దాడులు, దౌర్జన్యాలు, వేదింపులకు పాల్పడ్డారు. మీ ట్రాక్ రికార్డు ఇంత ఘోరంగా ఉంది. చంద్రబాబు గారూ.. మీరు వచ్చాక విద్య, వైద్యం, వ్యవసాయం, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం అయిపోయాయి, నిర్వీర్యం అయిపోయాయి.

విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది. అధికారంకోసం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి, తీరా సీట్లోకి వచ్చాక వారికి నిలువెల్లా వెన్నుపోటు పొడిచి, ఏడాది పాలన తర్వాత ప్రజలముందు దోషిగా నిలబడ్డారు. పాలనలో చతికిలపడ్డ, అసమర్థ, అవినీతి, అరాచక ముఖ్యమంత్రిగా ప్రజలు మిమ్మల్ని చూస్తున్నారు. వీటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మీ ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలతో తప్పుడు ప్రచారం చేయించి, కిరాతకంగా వ్యవహరిస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ ఎంతకాలం చెల్లవు చంద్రబాబు గారూ అని అన్నారు.

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు.జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళుతుందని ఆయన తెలిపారు."అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు.

వారి పోరాటానికి, త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం సమీక్షించారు. రెండు ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో తన్మయి అనే యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా....ఏడుగురాళ్లప ల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడడం దారుణమని అన్నారు. ఈ రెండు ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి...ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడాలని అన్నారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం అన్నారు.

మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో...గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతం గానో నేరాలకు పాల్పడే వారికి శిక్షతప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా...మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని...దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని....100 శాతం మార్పు కనిపించాలని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు

# నిత్య యోగాతో నవ జీవిత యోగం

## - ప్రతి ఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్‌యోగా

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ
నిత్య యోగాతో జీవితంలో నూతన ఉత్తేజం వెల్లివిరుస్తుందని, సమాజంలో ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.
మంగళవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, ఆయుష్ శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన థీమ్ యోగా కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. ఉపాధి హామీ శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వర్గం ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకం శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాల అభ్యసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, అసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి కార్యదర్శి డా. పి.హరికృష్ణ, కోశాధికారి డి.రాజారావు, లయన్స్ క్లబ్, సిద్దార్థ కళాశాల యోగా శిక్షణ కేంద్రం సభ్యులు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారి డా. రామత్లేహి పాల్గొన్నారు.

# సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా కార్యక్రమాన్ని సమష్టి కృషితో, సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక యోగాంధ్ర–2025లో భాగంగా ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ బెరం పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భద్రత, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. బారికేడింగ్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ప్రాంగణ అలంకరణ తదితరాలకు అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసినప్పుడే మెగా ఈవెంట్ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతమవుతుందన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా కార్యక్రమంలో భాగస్వాములవుతాయని వివరించారు. అవసరమైనన్ని లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాణి, ఆయుష్ అధికారులు డా. రామత్లేహి, డా. వి.రాణి, డా. రత్నప్రియదర్శిని పాల్గొన్నారు.

# యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలి

## రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి..హోం మంత్రి అనిత.



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి
యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని హోం మంత్రి అనిత అన్నారు. విశాఖ వేదికగా జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగాఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో విద్యాశాఖా మంత్రి లోకేష్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా అనంతరం హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయపక్షాలు భాగస్వాములు కావాలన్నారు.యోగావల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని దీనిపై ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈనెల 21న ఆర్ కె బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ.ల పొడవున నిర్వహించే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పార్కింగ్ ఏరియా గుర్తించామని,108 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తున్నామని తెలిపారు.యోగాలో పాల్గొనే ప్రతి ఒక్కరికి యోగా మ్యాట్, కిట్, వాటర్ బాటిల్ ఇస్తున్నామని,ప్రతి కిలో మీటర్ కు అంబులెన్స్ పెడతామని చెప్పారు. ప్రతి బ్లాక్ లో కూడా ఒక శిక్షకుడు ఉంటారన్నారు.వర్షం పడితే ఏ ఇబ్బంది లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రధాని మూడో సారి ఏపీకి వస్తున్నారని తెలిపారు. వెంటీలేటర్ పై ఉన్న ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం ఆక్సిజన్ ఇచ్చిందన్నారు. జూన్ 21 న ఉదయం 5.30 కి ప్రధాని ప్రాంగణంకు చేరుకుంటారని,ఎలాంటి ఘటనలుచోటుచేసుకోకుండాపది వేల మంది పోలీసులు భద్రత ఇస్తున్నారన్నారు.అధికారులు మరో పది వేల మంది విశాఖకు వస్తున్నారని,అందరు సమన్వయంతో ఈ యోగా డేను విజయవంతం చేయాలని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# అమ్మవార్ల జాతరకు "వాసుపల్లి" రూ.1,00,000 విరాళం...

## మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమారికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ నిర్వహకులు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి
శ్రీశ్రీ కుంచాలమ్మ, దుర్గాలమ్మ, అమ్మవార్లు పండుగ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త లక్ష రూపాయలు విరాళం అందజేశారు. 104 ఏరియాలో కొలువుదీరిన అమ్మవార్ల జాతరకు సొంత నిధులతో రూ. 1,00,000లను వాసుపల్లి ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా జరిగే అమ్మవారి జాతరకు వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. దుర్గాదేవి అమ్మవారిని ఆరాధించడంలో వాసుపల్లి గణేష్ కుమార్ ప్రతి దసరాలో 104 లో కార్యాలయంలో అమ్మవారిని ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారన్నారు. అమ్మవారీ ఆశీస్సులు కలిగిన వాసుపల్లి గణేష్ కుమార్ అమ్మవార్ల జాతరకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ ప్రోత్సహిస్తారని చెప్పారు. అనంతరం వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ ఇక్కడి స్థానిక ప్రజల ఆరాధ్య దైవం అమ్మవార్ల కరుణాకటాక్షం విశాఖ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. వేలాది మంది భక్తులు ఇక్కడి అమ్మవారిని తరచూ దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటారన్నారు. జాతర కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తారని వాసుపల్లి తెలిపారు.



# కృష్ణా తరంగాలపై ప్రపంచ రికార్డుకు సర్వం సిద్ధం

- 200 వాటర్ క్రాఫ్ట్స్‌పై వెయ్యిమందితో ఫ్లోటింగ్ యోగాకు ఏర్పాట్లు
- యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్న ప్రయత్నం
- ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం
- కనుల విందుగా జరిగే బృహత్తర కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులే
- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- భారతీయ వారసత్వ సంపద ప్రతిఒక్కరికీ చేరువకావాలి
- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేయాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర–2025లో భాగంగా ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద కృష్ణమ్మ ఒడిలో ఉషోదయ వేళ యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.
ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డును కైవసం చేసుకునేందుకు చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. యోగాను ప్రతిఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు పడవలపై యోగా మెగా ఈవెంట్‌కు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 200 వాటర్ క్రాఫ్ట్‌పై వెయ్యిమందితో కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాసనాలు వేయడం జరుగుతుందని వివరించారు. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రపంచ రికార్డుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. భానుని లేలేత కిరణాలు పరచుకొన్నవేళ ప్రకృతి రమణీయత మధ్య కనుల విందుగా జరిగే ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనని.. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగాచరణతో సంపూర్ణ ఆరోగ్యానికి చేరువై ఎన్‌టీఆర్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో భాగస్వాములు కావాలన్నారు. మెగా ఈవెంట్ నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగంతో ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మత్స్య తదితర శాఖలతో పాటు అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ), స్విమ్మర్ల అసోసియేషన్, యోగా శిక్షణ సంస్థలు వంటివి కూడా భాగస్వాములవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు:
యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంత ముఖ్యమో ఇలాంటి మెగా ఈవెంట్ల విషయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడం అంతే ముఖ్యమని.. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సుశిక్షితులైన బోట్ ఆపరేటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. బోట్లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గౌరవ ప్రధానమంత్రి చొరవతో నేడు యోగా విశ్వవ్యాప్తమైందని, గౌరవ ముఖ్యమంత్రి నెల రోజుల వ్యవధిలో రెండు కోట్ల మందికి యోగాను నేర్పించే లక్ష్యంతో యోగాంధ్ర–2025ను ఆవిష్కరించారని.. ఇంత మంచి కార్యక్రమాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో నిత్య యోగా ద్వారా ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు అయిదువేల మంది సర్టిఫైడ్ ట్రైనర్లతో కృషిచేస్తున్నామని.. ఇప్పటికే ఏడు లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో నిర్వహించామని, త్వరలో కొండపల్లి ఖిల్లాపైనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డా. తరుణ్ కాకాని, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వేలో అయోమయం సభ్యుల ఆగ్రహం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో భూ సర్వే, వ్యవసాయం, గృహనిర్మాణం, విద్యుత్, త్రాగునీటి సమస్యలు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక అధ్యక్షత వహించగా, ఎంపీడీవో డా. వి. జానకి సమన్వయం నిర్వహించారు.
సమావేశంలో జడ్పీటీసీ కోరాడ వెంకటరావు మాట్లాడుతూ, రీ–సర్వేలో కొన్ని భూములు వాడుతున్న రైతుల పేర్లకు బదులుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత భూములకు పట్టాలు జారీ చేయకుండానే వాటిని పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని అభిప్రాయపడ్డారు.
ఈ నేపథ్యంలో డిప్యూటీ సర్వే అధికారి గోవిందరావు మాట్లాడుతూ, "మండలంలోని 33 రెవెన్యూ గ్రామాల్లో 26 గ్రామాల్లో సర్వే పూర్తయింది. మిగిలిన 7 గ్రామాల్లో పనులు ప్రారంభించాం. 2026 సెప్టెంబర్ నాటికి మొత్తం సర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని తెలిపారు. సమస్యలేని భూములకు త్వరితగతిన పట్టాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.
వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ మాట్లాడుతూ, వేరుశనగ విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ, కొన్నిచోట్ల హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో నియామకాలకు నోటిఫికేషన్ విడుదలవుతుందని వివరించారు.గృహనిర్మాణ శాఖ ఏఈ శ్యాంసుందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లలో కొన్నిటిలో నిర్మాణం పూర్తయ్యిందని, మరికొన్ని వివిధ దశలలో ఉన్నాయన్నారు. కొత్తగా 63 మంది సొంత స్థలం కలిగిన వారు దరఖాస్తు చేసినట్టు వెల్లడించారు.
విద్యుత్ శాఖ ఏఈ అప్పలనాయుడు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎస్ఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ, జల జీవన మిషన్ కింద ఐదు జోన్లుగా విభజించి మెఘాద్రిగడ్డ నుండి నీటిని సరఫరా చేసే ప్రణాళిక అమలులో ఉందని తెలిపారు.
ఇక జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మండలం నుండి 8000 మందిని భీమిలిలోని ఆర్కే బీచ్‌కు తరలించేందుకు 160 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీవో డా. జానకి పేర్కొన్నారు. ఎంపీపీ శారదా ప్రియాంక మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంపిపి మజ్జి శరదా ప్రియాంక జడ్పిటిసి కోరాడ వెంకటరావు ఎంపీడీవో డాక్టర్ వి జానకి డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ వైస్ ఎంపీపీ లు బోట్ట ధనలక్ష్మి ,శ్రీను మజ్జి వెంకట్రావు బి ఆర్ బి నాయుడు, బోట్ట రామకృష్ణ కలిమి గంగరాజు, బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# "డీసీసీబీ ని రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా గుర్తింపు పొందాలి": శాసనసభా సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు!

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం ఉమ్మడి జిల్లాలో ఉన్న చిన్న సన్నకారు రైతులకు,కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వర్ధమాన వ్యాపారవేత్తలకు,పారిశ్రామిక వేత్తలకు అనునిత్యం చేయూతను అందిస్తూ..ప్రగతి పథంలో ముమ్ముందుకు అడుగులు పడే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ)ను నడపడం వల్ల ఎంతో మందికి లబ్ది చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు,మర్రిపాలెం వద్ద జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న డీసీసీబీ కార్యాలయానికి శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆకస్మాత్తుగా వచ్చి,బ్యాంకు ఛైర్మన్ గా నూతనంగా భాధ్యతలను స్వీకరించిన జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు,గాజువాక నియోజకవర్గం కన్వీనర్ కోన తాతారావుని కలిసి హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలను తెలియజేశారు,అనంతరం బ్యాంకు ఉన్నతాధికారులతో పలు విషయాలపై క్షుణ్ణంగా చర్చించిన అయ్యన్నపాత్రుడు పలు సూచనలు సలహాలను అధికారులకు సూచించారు,అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నటువంటి బ్యాంకు ఛైర్మన్ కోన తాతారావు అపారమైన అనుభవం జిల్లా రైతాంగానికి,బ్యాంకు అభివృద్ధి పథంలో పయణించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు,ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 75వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు, గాజువాక పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ కోన చిన అప్పారావు,జనసేన వీర మహిళ దాసరి జ్యోతీ రెడ్డి,బ్యాంకు ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు, ముందుగా శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుని దుశ్శాలువ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి ఘనంగా సత్కరించిన డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు.

# ఉపాధి హామీ జాబ్ కార్డు దారులతో 16 వ రోజు యోగంధ్రా

**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 17 వ రోజు యోగంధ్రా**
**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఉదయం యోగ సాధకులు అందరూ ఒకే వేదికపై వచ్చి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుయొక్క సాధనకు సిద్ధం కావడం చాలా సంతోషమని యోగంధ్రా జిల్లా నోడల్ అధికారి/ జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన 16 వ రోజు యోగంధ్ర కార్యక్రమం లో ఉపాధి హామీ జాబ్ కార్డు దారులతో, యోగా సాధన కోసం వచ్చిన వారిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, ప్రతినిత్యం తెల్లవారుజామున కాలకృత్యాలు అనంతరం యోగ సాధన చేయడం వలన శరీరం ఎంతో తేలికగా ఉండి యోగ సాధన ఆసనాలు వలన వివిధ భంగిమలలో శరీరాన్ని ఉంచడం వలన శరీరం ఒక స్ప్రింగ్ లాగా ఫ్లెక్స్ బిల్లుగా పొంగుతుందని దీనివలన కండరాలు బిగుతుగా లేకుండా ఆరోగ్యంగా ఉంటాయని ఆయన అన్నారు. నిప్పు సాధకులకు బిపి, షుగర్ ఏంత్రదించబడుతుందని ఆయన అన్నారు. ఊబకాయం పొట్ట ఎక్కువ ఉన్నవారు ఆసనాలు వలన శరీరాకృతి మారి సన్నగా అయ్యేందుకు బాధపడుతుందని ఆయన అన్నారు. నగర ప్రజలందరూ ప్రతినిత్యం యోగ సాధనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నందున అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం 17 వ రోజు యోగంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరుగతుందని వెల్లడించారు.జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, ఈరోజు ఉపాధి హామీ జాబ్ కార్డు దారులతో జరిగిన యోగా సాధన కార్యక్రమం 1270 మంది పాల్గొన్నట్లు తెలిపారుయోగా యొక్క ఎనిమిది అంగాలు యమ (సంయమనం), నియమ (ఆచరణలు), ఆసన (భంగిమలు), ప్రాణాయామం (శ్వాస నియంత్రణ), ప్రత్యాహారం (ఇంద్రియాలను ఉపసంహరించుకోవడం), ధారణ (ఏకాగ్రత), ధ్యానం (ధ్యానం) మరియు సమాధి (గ్రహణ). ద్వారా ఏకాగ్రతను సాధించవచ్చని ఆయన తెలియజేశారు.ఈ యోగా సాధన కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, విద్యుత్ సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి. తిలక్ కుమార్, ఆయుష్ వైద్యులు డాక్టర్ కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కేజియా, ఉపాధి హామీ జాబ్ కార్డుదారులు, వైద్యాధికారులు , బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి "కోట "మండల అధ్యక్షులుగా హరి బాబు ఎన్నికపై హర్షాతిరేకాలు

ప్రజాభూమి,కామవరపుకోట



తెలుగుదేశం పార్టీ కామవరపుకోట మండల అధ్యక్షులుగా ఉత్కంఠ భరిత నేపథ్యంలో చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ తెరదించుతూ జలపవూరుగూడెం గూడెం గ్రామానికి చెందిన హరి రామకృష్ణ ( హరిబాబు) ప్రకటించి వర్గ విభేదాలను పటాపంచలు చేశారు.కామవరపుకోట మండలం నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు ఏలూరిబిహరిరామకృష్ణ (హరిబాబు)కి తాడిచర్ల టీడీపీ సీనియర్ నాయకులు అబ్బూరిబిలక్ష్మీనారాయణ కామవరపుకోట కోడూరిబికృష్ణచైతన్య శుభాకాంక్షలు తెలియజేశారు. హరిబాబు సవాలు ఎదుర్కొంటూ మండల పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు- సరిత రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు యండకటుతూ మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల జరుగుతున్న లైంగిక దాడులను ఖండిస్తూ ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు కేసర సరిత రెడ్డి ఏలూరులో ధర్నా నిర్వహించారు. ఆమె ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా అంగన్వాడి అధ్యక్షులు సాయిలు స్వాతి యాదవ్, రాష్ట్ర సెక్రెటరీ జయలక్ష్మి చింతలపూడి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చండీప్రియ చింతలపూడి నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షులు గిరిజా , ఏలూరు నియోజకవర్గ అధ్యక్షులు జిజ్జువరపు నిర్మల, మాజీ ఏలూరు టౌను ప్రధాన కార్యదర్శి తులసి వర్మ జిల్లాస్థాయిలో ముఖ్యమైన మహిళ నాయకులందరూ పాత బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ స్టాట్యూ కి పూలమాలతో సత్కరించి స్త్రీల పట్ల జరుగుతున్న అరాచకాలకు మెమో రాండ్ అంబేద్కర్ చేతిలో పెట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహిళలందరూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తీవ్రంగా ఖండించారు. అధ్యక్షురాలు పిలుపుమేరకు జిల్లా నలుమూల నుండి వేలాదిమంది మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## సాక్షి మీడియా రద్దు చేయాలంటూ ధర్నా : సాక్షి పత్రికల దహనం

ప్రజాభూమి, కామవరపుకోట




ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం కొత్తగూడెం వద్ద ఉన్న రామాలయం వద్ద నుండి గ్రామంలోని మహిళలు మహిళలను కించపరిచిన సాక్షి మీడియాను రద్దు చేయాలి రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ చెప్పాలి అంటూ ర్యాలీ, పత్రికలను దహనం చేశారు. కామవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి హరి రామకృష్ణ హరిబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు తో తడికలపూడిలో కొత్తగూడెం రామాలయం వద్ద నుండి మహిళలందరూ కూడా కృష్ణంరాజును అరెస్టు చేయాలి, మహిళలను కించపరిచిన సాక్షి మీడియాను రద్దు చేయాలి, రాష్ట్ర మహిళలు అందుకు క్షమాపణ చెప్పాలి అంటూ బ్యానర్లు పట్టుకుని మహిళలందరూ కూడా ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని సెంటర్లు తిరుగుతూ తడికలపూడి పై సెంటర్ లో ఏలూరు టు జంగారెడ్డిగూడెం రహదారిపై అందరూ కూడా ఫ్లెక్సీలు పట్టుకొని సాక్షి మీడియా పేపర్ రద్దు చేయాలని మహిళలు సాక్షి పేపర్లు పట్టుకుని పేపర్లను చింపి నిప్పు అంటించి మంటల్లో పేపర్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలతో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి హరి రామకృష్ణ హరిబాబు మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి గంటా సుధీర్ బాబు, వెలమటి నాగేశ్వరరావు, తడికలపూడి మాజీ సర్పంచ్ మెరుగు సుందర్రావు, నక్కలపూడి గంగాధర్ రావు,నెల్లూరు సత్తిబాబు, అబ్బూరి లక్ష్మీనారాయణ, రేణిగుంట సురేష్, డాన్ దివాకర్ బొబ్బిలి, తుమ్మల సత్యనారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ మిగులు భూములు ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి: సిపిఎం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



మండలంలోని పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల పథకం క్రింద కొనుగోలు చేసిన ప్రభుత్వ మిగులు భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తెల్లం రామ కృష్ణ డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూముల్లో కొంతమంది వ్యక్తులు పెత్తనం చెలాయించడం చాలా బాధాకరమని అన్నారు. గిరిజనులు తమ బతుకుదెరువు కోసం ప్రభుత్వ భూమి లో సాగు చేసుకుంటుంటే దౌర్జన్యంగా గిరిజనులపై కేసులు బనాయిస్తారు కానీ ప్రభుత్వ భూములు పై పెత్తనం చాలా ఇస్తూ ఆ భూములను ఇతర వ్యక్తులకు కౌలుకు ఇస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ఎందుకు అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రానున్న కాలంలో ఈ యొక్క సమస్యపై పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు సరిబత్తుల సీతారామయ్య, చిట్టి బొమ్మ కొండలరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.


## సినీ... సేవారంగాల ద్వారా ప్రజలకు చేరువైన బాలయ్య


**- అఖండ -2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**- బ్కెపాస్ రోడ్డులో నందమూరి బాలకృష్ణ బస్టాండ్ పునః ప్రారంభం**

ప్రజా భూమి, రాజమహేంద్రవరం :

సినీ హీరోగా ప్రేక్షకులను అలరిస్తున్న నందమూరి బాలకృష్ణ బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా, ప్రజాప్రతినిధిగాను ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కొనియాడారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు నిధులతో పునర్నిర్మించిన బ్కెపాస్ రోడ్డులోని నందమూరి బస్ షెల్టర్ ను హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటులు బాలయ్య పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా తదితర పార్టీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గుడా మాజీ చ్కెర్మన్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సూచన మేరకు ఈ బస్ షెల్టర్ ను తీర్చిదిద్దామని చెప్పారు. స్థానిక 6వ వార్డుకు చెందిన టీడీపీ నగర ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో బాగు చేయించినట్లు ఆయన తెలిపారు. బాలకృష్ణ నటుడిగా ఎన్నో విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారని, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మరోవైపు హిందూపురం శాసనసభ్యునిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. అఖండ-2 టీజర్ ఇండస్ట్రీని షేక్ చేస్తోందని, బాలయ్యబాబు నటన నెక్స్ట లెవెల్ లో ఉందని ఆయన చెప్పారు. అఖండ-1 పెద్ద హిట్టయ్యిందని, అఖండ-2 అంతకుమించి ఉంటుందని టీజర్ ద్వారా శాంపిల్ చూపించారని ఆయన అన్నారు. బాలకృష్ణ భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి సినిమాల్లో నటించి అలరించాలని, ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి - మంత్రి నిమ్మల రామానాయుడు.

**పోలవరం ప్రాజెక్టు పరిశీలనలో భాగం గా మంత్రి నిమ్మల రామనయుడు తో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

**ప్రాజెక్టు నిర్మాణ పనుల వేగవంతం చూసి వైసిపి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుంది - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు పనులను మంగళవారం అధికారులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు 3సార్లు సందర్శించారాని,పక్కా ప్రణాళికతో ప్రాజెక్టు దయా ఫ్రంమ్ వాల్ 2025డిసింబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తయ్యే లక్ష్యం గా షెడ్యూల్ కి అనుగుణం గా పనులు జరిగే విధం గా అడుగులు వేస్తున్నారని,ఇప్పటికే దయా ఫ్రంమ్ వాల్ నిర్మాణం 360 మీటర్లకు కొద్దీ కాలం లోనే వేగంగా జరుగుతుందన్నారు.గావ్ 1కి సంబంధించి ఈసిఆర్ఎఫ్ డ్యామ్ 2026 కి పూర్తి చేసే లక్ష్యం గా పనులు మొదలు పెట్టడం జరిగిందని,గ్యాప్ 2కి సంబంధించి వైబ్రో కాంప్రెషన్ పనులు పనులు పూర్తి చేసి ఈ ఎడాది గ్యాప్ 2లో కూడా ఈసిఆర్ఎఫ్ పనులు మొదలు పెట్టి 2027డిసింబర్ కల్లా పూర్తి చేసే లక్ష్యం దిశగా ఉందన్నారు.అయితే ఈ పనులు వర్షా కాలం లో కూడా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించే విధంగా ఎగువ కాపర్ డ్యామ్ కి కూడా సపోర్ట్ గా బట్రస్ డ్యామ్ పనులు 80శాతం పూర్తి చేసుకున్నాం అన్నారు.షెడ్యూల్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయా న్నారు.అనంతరం ప్రాజెక్టు నిర్మాణ అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి పలు సూచనలు చేశారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూపోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతుంటే ప్రతి పక్ష వైసిపీ చూసి వార్వ లేక అసత్య కథనాలు ప్రచురుస్తూ పైసాచ్చిక ఆనందం పొందుతుందని మండిపడ్డారు. గత 5 ఏళ్ళ పాలనలో ప్రాజెక్టు నిర్మాణంలో భాగం గా ఒక రాయి ని కూడా జరుపకుండా పనులు చేయడం లో నిర్లక్ష్యం వహించిందని, ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80శాతం పైగా పూర్తయ్యాయని, వైసిపీ ప్రభుత్వం చేయలేనిది, కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి చూపిస్తున్నారని.మీడియా సమక్షంలో ప్యానల్ వెడల్పును 1.5మీటర్ల ఉంది అంటూ, కళ్ళకు కట్టి మరి బావర్ ప్రతినిధులు చూపించారన్నారు. డీ వాల్ నిర్మాణం లో 1.5మీటర్ల మందం తోనే నిర్మిస్తుంటే ప్రజలను తప్పుదద్రోవ పట్టిస్తున్నారన్నారు.

## మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ పెంచాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ పెంచాలని మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. ఎ పి మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ (సిఐటియు) సమావేశం మంగళవారం స్థానిక ఆదివాసి విజ్ఞాన కేంద్రం భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల గాలికి వదిలే శారని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ పెంచాలని, ఈ పథకంలోని కార్మికులు తన సొంత పెట్టుబడులు పెట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహి స్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వాలు కానీ అధికారులు కానీ ఏమి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంట చేసే ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు 20 రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. వంట గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథక కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫామ్ ఇచ్చి, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి నెల వేతనాలు, బిల్లులు ఐదవ తేదీ లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతీ కార్మికునికి నెలకు వేతనం రూ.10000 ఇవ్వాలని, జులై 9 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెకు మండలంలోని కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, మరియమ్మ, మంగ, చెల్లమ్మ, దుర్గ, పోచమ్మ, శాంతి కుమారి పాల్గొన్నారు.

## రాచన్నగూడెం పంచాయతీ జిల్లెల్లగూడెం గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

**- 29.7లక్షల వ్యయం తో మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి శంఖస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.**

ప్రజా భూమి , జీలుగుమిల్లి.



జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం పంచాయతీ లో ఉన్న జిల్లెల్లగూడెం గిరిజన గ్రామాన్ని మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ గ్రామస్తుల కోరిక మేరకు ఆర్.డబ్ల్యు. ఎస్ ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ లో భాగంగా గ్రామానికి 29.7 లక్షల వ్యయం తో నూతన మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకు స్థాపన చేసి, కొబ్బరి కాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామంలో పర్యటించి సమస్యలు నేరుగా గ్రామస్తుల నుండి తెలుసుకున్నారు. గ్రామంలో 20ఏళ్ల నుండి రామాలయం నిర్మాణానికి నోచుకోవడం లేదని నూతన ఆలయ నిర్మాణం చేపట్టెందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే ను సహకారం కోరగా స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గ్రామస్తుల కోరిక మేరకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జల జీవన్ మిషన్ లో భాగంగా నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తవగానే ప్రతి ఇంటికి కులాయి కలక్షన్ ఏర్పాటు చేస్తారని అన్నారు.ఏ గ్రామంలో కూడా ప్రజలు మంచినీటి ఎద్దడి లేకుండా త్రాగు నీటి కి లోటు లేకుండా చూడటమే ఎన్డిఏ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు సమస్యలు తీర్చలంటే అది ఒక కూటమి ప్రభుత్వం కే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,రాచన్నగూడెం సర్పంచ్ సున్నం వరలక్ష్మి,కూటమి నాయకులు కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, బందారు అనిల్. గుజ్జు ప్రసాద్ నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ బోర్డు సభ్యురాలిగా కె.జగదీశ్వరి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ (శాప్) బోర్డు సభ్యురాలిగా కొవ్వాసి జగదీశ్వరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10వ తేదీన మంగళవారం ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ బోర్డు సభ్యులుగా ఎనిమిది మందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ బోర్డు సభ్యులు రెండు సంవత్సరాల కాల పరిమితితో పదవిలో కొనసాగుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార సంస్థ చైర్మన్గా అనిమిని రవి నాయుడును ప్రభుత్వం ఇప్పటికే నియమించిన విషయం పాఠకులకు విధితమే. ఈనెల 10వ తేదీన ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులలో బోర్డు సభ్యులుగా ఈ.రజని, ఎ. రమణారావు, ఎం.డి. రమేష్ కుమార్, పేరం రవీంద్రనాథ్, ఎస్. సంతోష్ కుమార్, కె. జగదీశ్వరి, బి.శివ, పి బి బి ఎస్ ఎన్ .రాజు (బుచ్చిబాబు) నియమితులయ్యారు. ఈ బోర్డు సభ్యులలో కొవ్వాసి జగదీశ్వరి పోలవరం మండలం చేగొండపల్లికి చెందినవారు. ఈమె భర్త కె విజయ నాయక్ తెలుగుదేశం పార్టీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు.

## ఘనంగా "ఫుడ్ ఇంజనీర్స్" రెస్టారెంట్ మూడవ వార్షికోత్సవం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు పొందుతున్న ఫుడ్ ఇంజనీర్స్ రెస్టారెంట్ మూడో వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని రెస్టారెంట్ సిబ్బందికి యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియజేస్తున్నామని జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు అన్నారు ఏలూరు నగరంలోని జిల్లా కోర్టు సెంటర్లో ఫుడ్ ఇంజనీర్స్ పేరుతో రెస్టారెంట్ ను సీనియర్ క్రైమ్ రిపోర్టర్ ఉర్ల శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. మంగళవారం ఈ రెస్టారెంట్ ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో మూడవ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు ఏలూరు సమాచార శాఖ ఏడి రామచంద్రరావు పాల్గొ న్నారు. అనంతరం వారు మూడవ వార్షికోత్సవ కేకును కోశారు. తదుపరి అటు సిబ్బందికి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నక్క సూర్యచంద్రరావు మాట్లాడుతూ మూడో వార్షిక ఉత్సవాలను జరుపుకుంటున్న ఫుడ్ ఇంజనీర్స్ రెస్టారెంట్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని తెలియజేశారు. ఇటు నార్త్ ఇండియన్ వంటకాలు అటు ఇండియన్ వంటకాలతో నగర ప్రజలను ఫుడ్ ఇంజనీర్స్ నేర్పిస్తుందని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వంటగాళ్లతో మంచి నాణ్యమైన ఆహారాన్ని ఫుడ్ ఇంజనీర్స్ యాజమాన్యం అందిస్తుం దని ఆయన తెలిపారు. మరిన్ని వసంతాలు విజయ వంతంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం సమాచార శాఖ ఏడి రామచంద్రరావు మాట్లాడుతూ స్వయంకృషితో పట్టుదలతో రెస్టారెంట్ యజమాని ఈ రెస్టారెంట్ ను ప్రారంభించి నిర్విఘ్నంగా మూడు సంవత్సరాలు గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు శ్రీనివాస్ ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. ఫుడ్ ఇంజనీర్స్ రెస్టారెంట్ ను ప్రారంభించిన అనతి కాలంలోనే మంచి నాణ్యత కలిగిన వంటకాలను అందించే రెస్టారెంట్ గా పేరు సంపాదించారని ఆయన అన్నారు అంతే కాకుండా ఇటీవల కాలంలో ఏలూరు నగరంలోని బెస్ట్ నార్త్ ఇండియన్ వంటకాలను అందించే రెస్టారెంట్ గా %శ్రీ% స్విగ్గి డెలివరీ యాప్ నుండి అవార్డును కూడా తీసుకున్నారని తెలిపారు వీరు మరిన్ని విజయాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ కోటేశ్వరరావు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ అశోక్ కుమార్ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ కోటేశ్వరరావు ఒకటో పట్టణ ఎస్ఐ మదీనా భాష మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రాంతప్రియ రెండో పట్టణ ఎస్ఐ మధు వెంకట రాజా కమ్యూనికేషన్ ఎస్పై నరేంద్ర అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వామి జగదీష్ బాబుపలువురు ఎస్పైలు సీఐలు సిబ్బంది. మీడియా సంస్థలకు చెందిన మీడియా ప్రతినిధులు వీడియో జర్నలిస్టులు రెవిన్యూ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆదిత్య కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ఫాకల్టీ నైపుణ్యాన్ని మెరుగు పెట్టే దిశగా సదస్సు



ప్రజాభూమి గండేపల్లి

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెంబీ ఆదిత్య యూనివర్సిటీ, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "ఫౌండేషన్ ఆఫ్ క్వాంటమ్ మెషిన్ లెర్నింగ్" (క్యూఎంఎల్ అనే ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి.శ్రీనివాస్ హాజరై, విద్యా రంగంలో క్వాంటమ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. జి . సంజీవ్ రావు (డీన్, కెరీర్ డెవలప్‌మెంట్) మాట్లాడుతూ, ఈ తరహా శిక్షణ భవిష్యత్తు పరిశోధనలకు మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు.ఇంకా ఈ ప్రారంభ కార్యక్రమం లో వైస్ ప్రో ఛాన్సలర్ లు డా ఎస్.రమా శ్రీ , డా ఎ.రమేష్ ,డా రవి టంగ్ జామ్, రిజిస్ట్రార్ డా జి.సురేష్ పాల్గొన్నారు.ఈ ఫాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో క్వాంటమ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్, డేటా ప్రాసెసింగ్, క్వాంటమ్ ఆల్గోరిథమ్స్ తదితర అంశాలపై నిపుణులు దిశానిర్దేశం చేయనున్నారు.డా. ఎం .రాజా బాబు(విభాగాధిపతి ఐటీ), డా. పి. ఎస్. వి.వి.ఎస్.రవి కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్ కంప్యూటర్ సైన్స్ విభాగం),ఇతర అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డా. ఎమ్. వి.రాజేష్(అసోసియేట్ డీన్) డా. సిహెచ్.ఎస్.వి.వి.ఎన్. ఎన్ మూర్తి (అసోసియేట్ ప్రొఫెసర్)లతోపాటు,కన్వీనర్ డా. టీ.సుధారాణి,కో కన్వీనర్ డా.ఆర్.వివిఎస్.లలిత లు సహకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక విద్యా సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# ప్రతిభ అవార్డు పొందిన విద్యార్థినికి సత్కారం



ప్రజా భూమి గండేపల్లి .

పదిలో ఉన్నత మార్కులు సాధించిన డి హెప్సిబాను వివేకానంద పాఠశాల అధినేత ఒమ్మి రఘురామ్, మణికర్ణిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజ అనూష సన్మానించారు.గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన డి హెప్సిబా తాళ్లూరు జడ్పీ పాఠశాల్లో చదివి పది లో 529 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మణికర్ణిక యువజన సంఘము వారు విద్యా బాధ్యతను తీసుకుని వివేకానంద కళాశాల లో విద్యార్థిని ని జాయిన్ చెయ్యడం జరిగింది.ప్రతిభ అవార్డు కు ఎంపికై సోమవారం కాకినాడ లో జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కలక్టర్ షన్మోహన్ చేతుల మీదుగా నగదు,మెడల్ ను సాధించిందని అన్నారు. మంచి ప్రతిభ సాధించిన విద్యార్థిని ని సన్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీనివాస్,కొండ్రోతూ మణికంఠ,రమేష్, విద్యార్థిని తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతు జగ్గంపేట జనసేన ఇంచార్జి రమేష్ గారు తన సొంత ఖర్చులతో గత ఎన్నికల అన్నంతరం నుండి నిర్విరామం గా కొనసాగిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాధపు వీరబాబు, సత్తి సోమరాజు,కురుమల్ల నాగేశ్వరావు,గంధం శ్రీను,అంకం ఓం,గోన శివ,అడబాల వీరబాబు,శ్రీమన్నారాయణ,ముత్యాల వెంకట రాజు, శివరామకృష్ణ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైనింగ్ స్టార్స్ 2025 అవార్డుకు ఎంపికైన నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యార్థులు

## అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



ప్రజా భూమి జగ్గంపేట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే సైనింగ్ స్టార్ 2025 అవార్డుకు నీలాద్రి రావు పేట శ్రీ సహస్ర విద్యానికేతన్ కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంపికయ్యారని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కెమణికంఠ కుమార్ తెలియజేశారు. మంగళవారం రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ఎంపికైన బి నవ్య శ్రీహారిక, బి అర్చన అభినందనలు తెలియజేసి మీరు ఇలాగే చదువులని రాణించి మంచి ఉన్నత స్థితికి చేరాలని ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుకున్న 20 వేల రూపాయలు నగదు, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలచర్ల నాగేంద్ర చౌదరి, శ్రీ సహస్ర విద్యానికేతన్ విద్యాసంస్థ హెడ్మాస్టర్ సత్యనారాయణ, టీచర్స్ గంగాధర్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ములగపూడి లో షాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభం

ప్రజా భూమి రౌతులపూడి



రౌతులపూడి మండలం ములగపూడిలో సామ్యూల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను మంగళవారం స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సాయి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పాఠశాలను ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయమన్నారు. పాఠశాల దినదినాభివృద్ధి చెంది ఉత్తమ విద్యార్థులగా తీర్చిదిద్దాలన్నారు. భవిష్యత్తులో వారు ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. ముందుగా సొసైటీ ప్రెసిడెంట్ పి.సామ్యూల్ కుమార్ దంపతులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ నాలుగు మండలాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే వరుపుల సమీక్ష సమావేశం

## అధికారం చేపట్టి సంవత్సర కాలంలో నియోజవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా అధ్యక్షతన మంగళవారం జరిగింది . ఈ సమావేశంలో ఈ సంవత్సర కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి, అలాగే రాబోయే కాలంలో చేయబోయే అభివృద్ధి పనులపై చర్చించడం జరిగింది ఈ సమావేశంలో ఏలేశ్వరం రూరల్, ఏలేశ్వరం టౌన్, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల ముఖ్య నాయకులు, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

10 కోట్లతో సీసీ రోడ్లు అభివృద్ధి4 కోట్లతో గిరిజన గ్రామాలలోని రోడ్లు అభివృద్ధిఏలూరు, టి.రాయవరం, ఉత్తరకంచి గ్రామాలలో వాటర్ ట్యాంక్ ల నిర్మాణంఏలేశ్వరం డిగ్రీ కాలేజీ బిల్డింగ్ నిర్మాణం40 సంవత్సరాల నుండి బి టీ రోడ్ వేయని టి.రాయవరం గ్రామానికి బి టీ రోడ్ సాంక్షన్20 సంవత్సరాల నుండి బి టీ రోడ్ వేయని ఉత్తరకంచి నుండి పెద్దిపాలెం బి టీ రోడ్ శాంక్షన్ శంఖవరం నుండి గిరిజన గ్రామం వేళంగి వరకు సుమారు 10 కోట్లతో బి టీ రోడ్ నిర్మించడం జరిగింది నియోజకవర్గంలోని 54 గిరిజన గ్రామాల్లో సుమారుగా 311 కొండరెడ్లకు హౌసింగ్ సర్వే చేయడం జరిగింది నియోజకవర్గంలో 3400 ఇళ్లకు డిమాండ్ సర్వే చేయించడం జరిగింది ప్రత్తిపాడు మరియు రౌతులపూడి గ్రామాలలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు 50 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించడం జరిగింది ప్రత్తిపాడు మండలంలో 50 లక్షల రూపాయలతో ఇరిగేషన్ పనులు చేయించడం జరిగిందన్నారు కత్తిపూడి నుండి శంఖవరం మరియు బంగారయ్యపేట నుండి రాఘవపట్నం వరకు 50 లక్షల రూపాయలతో బి టీ రోడ్లు మరమ్మత్తులు చేయించడం జరిగింది నియోజకవర్గంలో సుమారు 70 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగింది. నియోజకవర్గంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 748 యూనిట్లకు 1235.64 లక్షల రూపాయలు లోన్స్ ద్వారా శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు నియోజకవర్గం మొత్తం మీద 350 గోశాలలు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రజా ప్రతినిధులకు వెల్లడించడం జరిగింది

# ఎ మల్లవరం గ్రామ ప్రధాన సమస్యలు ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసికెళ్లిన గవిరెడ్డి గురునాధ్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామ ప్రధాన సమస్యలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ దృష్టికి తీసికెళ్ళి పరిష్కరించాలని కోరినట్లు గ్రామ టిడిపి యువ నాయకుడు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ,కాకినాడ పార్లమెంట్ ఎక్స్ ఆఫీషియో మెంబెర్ గవిరెడ్డి గురునాధ్ మీడియాకి తెలిపారు.ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యే సత్యప్రభ రాజాని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామంలో బిసి కాలనీలో మెయిన్ డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల నీరు వెళ్ళే మార్గం లేక ఎక్కడ నీరు అక్కడే ఉంటుందని,తక్షణమే డ్రైనేజీ సమస్యకి నిధులు కేటాయించి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని, కొత్త వాటర్ ట్యాంక్ మంజూరు చేయయాలని, బలరామపురం నుండి ఎ మల్లవరం మీదుగా లచ్చిరెడ్డిపాలెం,బీబీ పట్నం జంక్షన్ వరకు బీటీ రోడ్డు వేయించాలని,ఊరుని ఆనుకుని ఉన్న స్మశానానికి ప్రహరీ గోడ నిర్మించాలని లేదా స్మశానాన్ని ఊరుకి దూరంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని,మా గ్రామానికి 24 గంటలు కరెంట్ వచ్చేవిదంగా కొత్త లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ,అసంపూర్ణంగా నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం బిల్డింగ్ ని, స్కూల్లో ఉన్న బిల్డింగ్ ని పూర్తి గా నిర్మాణం జరిగేలా నిధులు మంజూరు చేయించాలని గవిరెడ్డి గురునాధ్ ఎమ్మెల్యే సత్యప్రభని కోరినట్లు తెలిపారు.ఎమ్మెల్యే సత్యప్రభ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామాభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అమరావతిలో మహిళలపై సాక్షి ఛానల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రత్తిపాడు లో మహిళలు భారీ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




అమరావతిలో మహిళలపై సాక్షి ఛానల్ ప్రతినిధులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రత్తిపాడు మండలము నకు చెందిన మహిళలు ప్రత్తిపాడు లో మండల పరిషత్ కార్యాలయం నుండి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.మహిళలను కించపరచే విధంగా చేసిన వ్యాఖ్యలు ప్రచారం చేసిన సాక్షి మీడియాని రద్దు చేయాలంటూ. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేస్తూ భారీ సంఖ్యలో మహిళలు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సాక్షి మీడియా ప్రతినిధులు అమరావతి ప్రాంతం లోవున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడినతీరు అమానుషమని, వేశ్యలంటూ మాట్లాడిన సాక్షి ప్రతినిధిపై కఠిన చర్యలు తీసుకోవాలని. సాక్షి ఛానల్ ను రద్దు చేయాలంటూ ఈ సందర్భంగా మహిళలు మిడియా ముఖంగా తెలిపారు.

# నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ ద్వారంలో యోగాంధ్ర కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ కమిషనర్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక పరమేశ్వర పిరమిడ్ జ్ఞాన మందిరంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రాజశేఖర్ మాస్టారు శిక్షణలో నగర పంచాయతీ ఉద్యోగులు పాల్గొని యోగాను అభ్యసించారు.ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం జరిగిన ప్రజా అవగాహన ర్యాలీలో యోగా ఔన్నత్యం గురించి ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా ఈనెల 21న జరిగే యోగాంధ్ర ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, యోగ రాజు మాస్టర్, జట్ల సోమరాజు మాస్టర్, పారేపల్లి వెంకటరమణ మరియు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సైనిస్ అవార్డు గ్రహీత తాటిపాక ప్రవళిక

## సత్కరిస్తున్న ఎం ఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ సీపీ నాయకుడు ముదునూరి కృష్ణం రాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డులలో శంఖవరం మండలం శ్రీ సత్య సాయి స్కూల్ విద్యార్థిని తాటిపాక ప్రవలిక 560 మార్క్ ప్రథమ స్థానం రాగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సైనిస్ అవార్డులు తీసుకున్న సందర్భంగా అన్నవరం గ్రామంలో వారి ఇంటివద్ద శాలువాతో సత్కరించి, 5000 నగదు బహుమతిని అందించి, ప్రవళికి శుభాకాంక్షలు తెలియజేసి చదువులో ఏవిధమైన అవసరం వున్నా అండగా ఉంటానని ధైర్యం చెప్పి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు అండ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైసిపీ ఎంపీటీసీ దడాల సతీష్, సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, తాటిపాక కృష్ణ, బలువు బాబి, ఈగల రాఘవ, పెద్దింటి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కొల్లు బోయిన సత్యనారాయణ,గంపల జయ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా మాస ఉత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

మలేరియా మాస ఉత్సవాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి ఆదేశాలతొ సిహెచ్ఒ పి మాణిక్య కుమారి, హెచ్ వి కే దైవ కృప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినాడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు. తద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందడానికి కారకమైన దోమలు అభివృద్ధి కాకుండా నిరోధించవచ్చు అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ సందర్భంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదాన్ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.




# డి ఐ పి ఆర్వో గా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సమాచార పౌర సంబంధాల అధికారి గా అటు ప్రభుత్వ శాఖలతో, ప్రజా ప్రతినిధులు, మీడియా వారితో సమన్వయం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.జిల్లాకి బదలీపై వచ్చిన సందర్భంగా కలెక్టర్ అభినందలు తెలియ జేయడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గా అమలాపురం నుంచి బదలీపై వచ్చిన కె. లక్ష్మీ నారాయణ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. మంగళవారం బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ నారాయణ 2020 జనవరిలో ఏపీపిఎస్సి ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాకినాడ లో తొలిసారి భాద్యతలు స్వీకరించడం జరిగింది. నెల్లూరు జిల్లా కావలి మండలం కు చెందిన లక్ష్మీ నారాయణ తొలిసారి కాకినాడ లో ఉప సమాచార కార్యనిర్వహక ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టి, తదుపరి జిల్లాల పునర్విభజన సమయంలో అమలాపురం బదలీపై జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గా జాయిన్ అవ్వడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సాధారణ బదిలీల్లో భాగంగా రాజమహేంద్రవరం కు బదలీపై రావడం జరిగింది.లక్ష్మీ నారాయణ కు అభినందనలు తెలియ చేసిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డిఆర్వో టి సీతారామ మూర్తి, బదలీపై వెళుతున్న డీ ఐ పీఆర్వో సిహెచ్ శ్రీనివాస్, ఇన్చార్జి సహాయ సంచాలకులు ఎమ్. లక్ష్మణా చార్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యాదోపిడీని అరికట్టాలి -ఏఐఎస్ఎఫ్ ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు దండుకుంటున్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి కోరారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మంగళవారం పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, పుస్తకాల పేరిట వేల రూపాయలు వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థ విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో యూకేజీ నుంచి 10వ తరగతి వరకు రూ. 24వేల నుండి రూ. 42 వేల వరకు ఫీజులు వస్తూలు చేస్తున్నారన్నారు. అలాగే పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, ఇతర సామాగ్రి కొనాలని నిబంధన పెట్టి రూ. 9వేల వరకు మరో రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శివ, మహేష్, ప్రభాకర్, అభిలాష్, సునీల్,నవీన్ పాల్గొన్నారు.

# లేపాక్షిలో ఘనంగా ఎమ్మెల్యే బాలయ్య జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ సినీ నటుడుగా, సామాజికవేత్తగా, రాజకీయ నాయకుడిగా అన్ని రంగాల్లో ప్రతిభ కనపరచారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, రామాంజనమ్మ, క్రిష్టప్ప, సూర్య ప్రకాష్, మారుతి ప్రసాద్, అశ్వర్ధ నారాయణ, నరసింహులు, అరుణమ్మ, ఆవుల రెడ్డి, వెంకటేష్ లతోపాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జె ఎన్ వి లో అదనపు గదులను ప్రారంభించిన కలెక్టర్ చేతన్

ప్రజా భూమి, లేపాక్షి




జవహర్ నవోదయ విద్యాలయ లో నాలుగు అదనపు గదులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంగళవారం ప్రారంభించారు. విద్యాలయాలోకి వచ్చిన జిల్లా కలెక్టర్ చేతన్కు విద్యార్థులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. కలెక్టర్ ను కార్యాలయం వరకు ర్యాలీగా తీసుకువచ్చారు.జిల్లా కలెక్టర్ నిధులతో నాలుగు గదుల నిర్మాణం పూర్తయింది. ఆ గదులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉన్నత వ్యక్తిత్వంతో విద్యాలయ నుండి సమాజంలోకి వెళ్లాలన్నారు. భావి జీవితంలో సమాజ శ్రేయస్సు కొరకు పని చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఫిట్ నెస్ లేని బడి బస్సులపై చర్యలు తీసుకోవాలి

## -ఆర్టీఓ అధికారులకు విన్నవించిన పిడిఎస్ యూ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థుల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో బస్సు ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీఓ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు, నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ల కార్పొరేట్ విద్యాసంస్థలు నడుపుతున్న బడి బస్సులను సీజ్ చేయాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఫిట్ నెస్ లేకుండా బడి బస్సులను నడుపుతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, బడి బస్సులలో పరిమితికి మించి ఎక్కువమంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. బడి బస్సులో విద్యార్థులకు సంబంధించి భద్రతా ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బడి బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం పట్టణ నాయకులు రాజు, నాగేంద్ర, అనుదీప్, నరసింహమూర్తి , విన్ని, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గానగందర్వుడు ఎస్పీబీ జయంతి వేడుకలు

## -హాజరైన మున్సిపల్ చైర్మన్, డి.ఎస్.పి.

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని నానెప్ప నగర్ కెవిఆర్ ఫంక్షన్ హాల్ లో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు, సంగీత విభావరి ఘనంగా జరిగాయి. మంచు మ్యూజిక్ మెలోడీస్ ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు గాజుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలలో మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, డిఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం , రాజ్యలక్ష్మి నాగరత్నమోహన్ , మార్గదర్శి మాళప్ప హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి బాలు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంగీత విభావరిలో సంగీత కళాకారులందరూ ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన పాటలను సభికులకు వినిపించారు. డిఎస్పీ కెవి మహేష్ పాడిన పాటకు సభికులు హర్షధ్వానాలతో చప్పట్లు కొట్టారు. అంతకు ముందు మునిసిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్పీ బాలసుబ్రమణ్యం నోటి నుంచి వచ్చిన గానామృతం మనకు చిరకాలంగా గుర్తుండి పోయే విధంగా నిలుస్తుందన్నారు. డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, ఎస్పీ బాలుకు అభిమానిగా వుండడం నా అదృష్టం అన్నారు. సింగర్ గాజుల శ్రీనివాసులు యస్పీబీని గుర్తు పెట్టుకొని జయంతి వేడుకలు నిర్వహించడం పట్ల అభినందిస్తున్నామన్నారు. బాలు పాడిన పాటలు రాబోవు తరాలకు అందించాలని సూచించారు. సంగీత విభావరికి మనోహర్, లక్ష్మి విలాస్ రంగారావు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, ఉమర్ ఫరూక్, ఎంఈఓ.గంగప్ప, కళాకారుల ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు అంజప్ప , ఆర్మీ చలపతి, కేకే శ్రీధర్ , సంగీత కళాకారులు భారతి, గిరిజా, మల్లేష్, నారాయణ, శిన,అభినవ యన్ టి ఆర్ వెంకటేశ్వరరావు పట్టణ సంగీత కళాకారులు, సంగీత అభిమానులు, కళాపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల పెరిగిన అరాచకాలు -రెడ్ బుక్ పేరిట అక్రమ అరెస్టులు

-కూటమి ప్రభుత్వ విధానాలపై వైకాపా నిరసన

-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతులు, మహిళలు, పోయిందని హిందూపురం, మడకశిర నియోజకవర్గాల వైకాపా సమన్వయకర్తలు దీపికా వేణురెడ్డి, ఈరలకప్ప ఆరోపించారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మెరకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఆగని మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాల పై నిరసనగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 2024 ఎన్నికలలో ఈ కూటమి ప్రభుత్వం గెలిచిన దగ్గరనుంచి ఈ రాష్ట్రం రావణ కాష్టంగా తయారైందని విమర్శించారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ శాంతి పద్ధతులను తమ చేతిలోకి తీసుకొని తమకు నచ్చని వారిపై తమ పార్టీకి చెందని వారిపై ఇష్టం వచ్చినట్టుగా అక్రమ కేసులు బనాయిస్తూ అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కొత్తగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రచించుకొని ఆ రాజ్యాంగం ప్రకారం పాలన చేస్తూ నచ్చని వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి వేధిస్తున్నారు పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రోజుకో అఘాయిత్యం, గంటకో నేరం అన్నట్టుగా ఆడబిడ్డల మానప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగనున్న నేరాలు, ఘోరాలు ఈ రాష్ట్రంలో మైనర్ బాలికలపై జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అఘాయిత్యాలు నివారించే విధంగా మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న తెలుగుదేశం పార్టీ సైకోలను కఠినంగా శిక్షించే విధంగా చంద్రబాబు, హోం మంత్రి, రెడ్ బుక్ రాజ్యాంగ సృష్టికర్త నారా లోకేష్కు మంచి బుద్ధిని ప్రసాదించమని విన్నవించు కుంటూ భారత రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, రాష్ట్ర కురువ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి తదితర మహిళలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అనుబంధ విభాగ నాయకులు, మండల కన్వీనర్లు, నియోజకవర్గ స్థాయి అనుబంధ విభాగం నాయకులు, సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లేపాక్షిలో జిల్లా స్థాయి యోగా కార్యక్రమం:యోగాభ్యసనంతోనే రుగ్మతలు మాయం

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

ప్రజా భూమి, లేపాక్షి:








లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా జిల్లా స్థాయి యోగా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, లేపాక్షి తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో నరసింహామూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా అభ్యసనం ప్రారంభించారు. యోగా గురువు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యోగాసనాలు, ప్రాణాయామం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యతను వెల్లడించేందుకు జిల్లా స్థాయిలో ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో యోగా అభ్యసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మే 21వ తేదీ నుండి యోగాభ్యసన కార్యక్రమం జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు.మొదట పుట్టపర్తిలో రెండు వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు. తర్వాత కదిరిలో 3,000 మందితో ఆలయ ప్రాంగణంలో జిల్లాస్థాయి యోగా కార్యక్రమం జరిగిందన్నారు. మంగళవారం లేపాక్షి లో జిల్లా స్థాయి యోగా కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. యోగాభ్యసనంతో శారీరక రుగ్మతలు మాయమవుతా యన్నారు. ప్రశాంత జీవనం కొనసాగించవచ్చున్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ రోజు గంట సేపు యోగాభ్యసనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరిని యోగాలో భాగస్వామ్యం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను యోగాంధ్రగా మార్చాలన్నదే ముఖ్య మంత్రి సంకల్పమన్నారు. ప్రతి ఒక్కరూ నేటి నుండి యోగ శిక్షణలో పాల్గొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# 11 న "అనంత" జిల్లాకు వైయస్.షర్మిలా రెడ్డి రాక

## - కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఏపీసీసీ అధ్యక్షురాలు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఈ నెల 11న అనంతపురం జిల్లాకు రానున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఅదే రోజు ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిర్వహించే విస్తృత స్థాయి సమావేశంలో ఆమె పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటనలు భాగంగా షర్మిలారెడ్డి అనంతపురం వస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై.మధు సూదన్ రెడ్డి తెలిపారు.

# ముగ్గురు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో ఏకంగా మూడు విభాగాల్లో ముగ్గురు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన షైనింగ్ స్టార్స్ అవార్డులు దక్కడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ పేర్కొన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డు పొందిన విద్యార్థులను మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనూరాధ మాట్లాడుతూ, కళాశాలలో చదువు తున్న విద్యార్థుల్లో సుమియా, వాణి, కల్పన విద్యార్థులు ద్వితీయ ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించడం జరిగిందన్నారు. వీరితో పాటు మరికొంతమంది విద్యార్థులు మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. అయితే విభాగానికి ఒకరిని ఎంపిక చేయడంతో ముగ్గురు విద్యార్థులు కళాశాల నుంచి ఎంపికై రాష్ట్ర ప్రభుత్వం అందించే షైనింగ్ అవార్డులను జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, గోవిందప్ప, రాజశేఖర్, మమత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# "సాక్షి"పై ప్రజా సంఘాల నిరసనాగ్రహం

అమరావతి ప్రాంత మహిళలపై చేసిన వ్యాఖ్యల మీద ఆగ్రహ జ్వాలలు

సాక్షి పత్రికల దహనం

క్లాక్ టవర్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ప్రదర్శన

సాక్షి పేపర్ను, ఛానల్ ను రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాల్సిందేనన్న నాయకులు

ప్రజాభూమి, అనంతపురము



అమరావతి ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సాక్షికి వ్యతిరేకంగా నిరసనాగ్రహావేశాలు కొనసాగుతున్నాయి. అనంత పురంలో ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం సాగింది. నగరంలోని క్లాక్ పవర్ వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసనకారులు ఈ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్ వద్ద బైఠాయించి సాక్షి పత్రికలను దహనం చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి డిబేట్లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యతా సంస్కారం లేని ఒక వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే సీనియర్ జర్నలిస్టుగా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు ఎందుకు ఖండించలేదని వారు నిలదీశారు. కొమ్మినేని శ్రీనివాసరావుని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యల మీద సాక్షి పత్రిక నడుపుతున్న భారతీ రెడ్డి తో పాటు జగన్ రెడ్డిలు కూడా దీనికి క్షమాపణ చెప్పాలన్నారు. అమరావతి ప్రాంతం మీద మొదటి నుంచి ఏదో ఒక రకంగా కుట్రలు పన్నుతున్నారని ఇప్పుడు ఏకంగా మహిళలను కించపరిచే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వారి పైశాచికానందానికి నిదర్శనం అన్నారు. దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన అమరావతిని ఈ స్థాయిలో కించపరుస్తున్నారంటే వీరికి సభ్యత సంస్కారం ఉందా అని నిలదీశారు. వెంటనే సాక్షి పత్రికను, టీవీని రెండు రాష్ట్రాల్లో బ్యాన్ చేయాలని మహిళా నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, విద్యార్థి సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌస్ మోద్దిన్

ప్రజాభూమి, అనంతపురము



ఎంతోమంది క్యాన్సర్ బాధితుల ప్రాణాలు నిలుపుతూ, తన తండ్రి గౌరవ మర్యాదలను కాపాడుతున్న నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని జిరయతి గౌస్ మొద్దిన్ పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ లోని బాలకృష్ణ నివాసంలో కలిసి అనంతపురం బాలకృష్ణ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిన్నటి రోజున అఖండ2 టీజర్ ద్వారా అభిమానులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చారని తెలిపారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని నటనలోను, రాజకీయంలోనూ శైలిలో ముందుకెళ్తున్నారన్నారు. పద్మభూషణ్, అంతర్జాతీయ ఎన్టీఆర్ నేషనల్ అవార్డులను అందుకున్నారన్నారు. ఆయన ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గౌస్ మోద్దిన్ ఆకాంక్షించారు.

# షీమా సాదియాకు షైనింగ్ అవార్డు

## -అభినందించిన కళాశాల అధ్యక్షులు బలరామిరెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణం లోని బాలయేసు జూనియర్ కళాశాలకు చెందిన షీమా సాదియాకు రాష్ట్ర ప్రభుత్వం వారిచే ప్రతిభా పురస్కారం లభించింది. పట్టణానికి చెందిన షీమా సాదియా బాలయేసు జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. ఇంటర్ లో 988 మార్కుల సాధించడంతో ఆమెకు షైనింగ్ స్టార్స్-2025 అవార్డుకు ఎంపిక కావడంతో పాటు జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆవార్డుతో పాటు రూ. 20వేల చెక్కును అందు కుంది. ఈ నేపథ్యంలో మంగళవారం కళాశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్, కళాశాల అధ్యక్షులు బలరామిరెడ్డి, ప్రిన్సిపాల్ మద్రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## సగిలేరు స్కూల్ ని విజిట్ చేసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ సభ్యులు గంగన్న, సెక్రటరీ పని రావు మంగళవారం స్కూల్స్ విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగిలేరు దగ్గర ఉన్న బాలుర స్కూల్ నందు కంపచెట్లతో కాంపౌండ్ లేక భయాందాలతో బాలురు విద్యా బోధనలు చేసుకుంటున్నారు. ఎప్పుడు అడవి పందులు వస్తాయో ఎప్పుడు పాములు వస్తాయో భయాందోళనతో ఉన్న బాలురు అక్కడ నీటి వసతి లేక బాత్రూంలోకి నీళ్లు లేవు తాగడానికి నీళ్లు లేవు చాలా అష్టా కష్టాలతో పడుతున్న సగిలేరు బాలుర స్కూలు. గిరినగర్ లో ఉన్న యూపీ స్కూల్ లో బిల్డింగ్ నిర్మాణంలో ఉన్నది అక్కడ వాటర్ స్పెషల్ కూడా లేదు సరైన కాంపౌండ్ లేదు పిల్లలు ఆడుకోడానికి గ్రౌండ్ కూడా లేదు ఇకపోతే తురకకోటలో జడ్పీ స్కూల్ నందు కాంపౌండ్ నీటి వసతి మరియు భోజనం చేయడానికి రూమ్ కూడా లేదు చెట్ల కింద రేకులు వేసుకొని వంట చేస్తున్న జడ్పీహెచ్ స్కూల్ వంటవాళ్లు ఇంకుడు గుంత కూడా ఉంది వర్షాకాలంలో గుంతలో నీళ్ళు నిలబడితే విద్యార్థులకు ప్రమాదంగా మారింది చెట్లతో రాళ్లతో కంకరతో ఆ శు భ్రముగా స్కూలు లో ఉన్నది. మరియు పోస్ట్ ఆఫీస్ దగ్గర అంగన్వాడి స్కూలు అర్థాంతరంగా బిల్డింగ్ ఆగిపోయినది ఆ బిల్డింగ్ నందు కాంపౌండ్ వసతి లేక రాత్రిపూట చుట్టుపక్కల వాళ్ళు బాత్రూముగా ఆ బిల్డింగ్ను వాడుకుంటున్నారు పందులు కుక్కలు చుట్టుపక్కల వాళ్ళు వాహనాలు కూడా పెట్టి అశుభ్రంగా అంగన్వాడి స్కూల్ ను చేస్తున్నారు స్కూల్ లేక వేరే చోట అద్దె ఇంట్లో అంగన్వాడి స్కూలు నడుపుతున్నారు కాబట్టి ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు చీఫ్ గంగన్న. సెక్రెటరీ ఫణి రావు . ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీను. అధికారులు ఈ సమస్యలన్నీ త్వరితదిగా పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో బిల్డింగులను కంప్లీట్ చేయవలసిందని కొమరాయుడు సభ్యులు తెలియజేయడమైనది.

## పుల్లివీడు పంచాయతీలోని అర్హులైన ప్రతి ఒక్కరికి బంజరు భూములు ఇవ్వాలి తహసిల్దార్ కి అర్జీలు సమర్పించిన సిపిఐ నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బొప్పాపురం, చెన్నారెడ్డిపేట , పేరమ్మగారిపల్లె దళితులకు భూములు కేటాయించాలి సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, అర్జీదారులు కలిసి తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి , అప్లికేషన్లు, వినతిపత్రం సమర్పించడం జరిగింది .పోరుమామిళ్ల మండలం బొప్పాపురం, చిన్నారెడ్డి పేట, పుల్లి వీడు, పంచాయతీలోని కొంతమంది ధనవంతులు, దళితులపైన దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు.అలాగే 50 సంవత్సరాల నుండి ఒక్క ఎకరా ప్రభుత్వ బంజరు భూమి నోచుకోలేని దళితులు బొప్పాపురం పొలం సర్వేనెంబర్ 181లో ప్రభుత్వ బంజర భూమి ఉన్నది ఆ భూమి పేద దళితులమైన మాకు ఇవ్వాలి, ధనవంతుని ఇచ్చే చిల్లరకాసులకు తలకి పేదలకు అన్యాయం చేయవద్దని వారన్నారు రెవెన్యూ అధికారులకు అ బొప్పాపురం పొలం సర్వేనెంబర్ 181 లో దళితులకు భూమి దక్కేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ. అండగా ఉంటుందని న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, పిరయ్య చెన్నయ్య జయన్న, శ్రీను, గురప్ప, రామ లక్ష్మణ రాజు, కిరణ్, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలనా వైఫల్యాలపై డైవర్షన్ పాలిటిక్స్ కొమ్మినేని అరెస్టు దారుణం : ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్థిని కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు సదరు విద్యార్థిని దారుణమైన స్థితిలో హింసకు గురై చనిపోయినట్లుగా గుర్తించామని పోలీసులు ప్రకటించారు. పోలీసులకు ఫిర్యాదు అందిన ఆరు రోజుల్లోనే వారు సరైన రీతిలో దీనిపై దర్యాప్తు చేసి ఉంటే, ఈ రోజున తన్మయి అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యేదేనా? పోలీసుల నిర్లక్ష్యం వల్ల సదరు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? దీనిపై అందరూ ప్రశ్నిస్తుంటే, దానిని కప్పిపుచ్చుకునేందుకు అనేక సాకులను తెర మీదికి తీసుకువస్తారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏడాదిగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అదుపుతప్పిన శాంతిభద్రతలను గాడిలో పెట్టే ఆసక్తి ఈ ప్రభుత్వానికి లేదు. ఎవరైనా సరే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే, స్థానిక ఎమ్మెల్యే నుంచి ఫోన్ వస్తేనే దానిపైన స్పందిస్తున్నారు.

## జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర ను ఘనంగా సన్మానిచ్చిన ఎంపిడిఓ మరియు సహా ఉద్యోగులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, సిద్ధవటం మండలం భాకరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన సుజనేంద్ర కు మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి తో సహా మండల పరిషత్ ఉద్యోగులు , వివిధ శాఖల అధికారులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా టిడిపి కార్యదర్శి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె మండలం తాళ్లపల్లె గ్రామం లోని టి. వెలమవారిపల్లె రోడ్డు నందు గల చౌడేశ్వరి దేవి అమ్మవారిని మంగళవారం కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం తాలుకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, యోగానందరెడ్డి, అల్లు గంగరాజు లు దర్శించుకున్నారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దుగ్గన్నగారిపల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చెన్నం యోగానందరెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, జయరాం, రాజు, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన రేణుకా చౌదరి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాభూమి, పులివెందుల



గత రెండు రోజుల క్రితం తెలంగాణ కాంగ్రెస్ నాయకురాలు రేణుకా చౌదరి మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద,వారి అమ్మ విజయమ్మ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే స్థాయి మీది కాదు రేణుకా చౌదరి మీ స్థాయిని చూసి మాట్లాడండి అక్కడ ఏం జరిగింది మీరే మాట్లాడు తున్నారు ఏమి తెలుసుకోకుండా టీవీ డిబేట్ కు పిలిచినారు అని చెప్పి నోటికి వచ్చినట్టు మాట్లాడ డం పద్ధతి కాదు మీదేందో మీ గురించి పార్లమెంట్ లోని నరేంద్ర మోడీ మిమ్మల్ని సూర్పనక్క అని వర్ణించారు అది మీ స్థాయి.దీనికి మీరు జగన్మోహన్ రెడ్డి గురించి విజయమ్మ జగన్మోహన్ రెడ్డి గారు పుడతానే పీక పిసికి చంపేయాలి అని అన్నారు దీనికి మీరు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరఫు న మేము డిమాండ్ చేస్తున్నాము. ఇలాంటి అనుచి త వ్యాఖ్యలు జగన్మోహన్ రెడ్డి పైన చేస్తే ఊరుకు నేది లేదు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండిస్తున్నా ము. ఇంకా ఆంధ్రజ్యోతి విషయానికి వస్తే కిరాక్ ఆర్పి ,సీమ రాజా వీళ్లు రోజా ను ఇష్టమొచ్చినట్టు మాట్లాడిన కూడా మీ టీవీ ఛానల్ లో టెలికాస్ట్ చేస్తారు అంటే వైసీపీలో ఉండే ఆడవారిని అనకూ దని మాటలు అన్నా కూడా దాని గురించి ఏం మాట్లాడరు.టీవీ డిబేట్లో ఎవరో ఏదో వ్యాఖ్యలు చేస్తే ఆ టీవీ ఛానల్ మీద దాడులు చేయడం పద్ధతి కాదు ఈ పరిణామాలన్నిటి అన్నిటి మీద రెడ్డి డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి, ఆర్సీడీఎస్ ఉపాధ్యక్షు లు వెంకట సర్వోత్తమ రెడ్డి ,RCDS సభ్యులందరూ తీవ్రంగా ఖండించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందిఅడాప్ట్ ఎ విలెజ్ గ్లోబల్ ఫౌండేషన్ –అమెరికా. ఫౌండర్ చైర్మన్ భూపతీ రాజు పడేంటి వారి సహకారం తో ఉచిత ఐ క్యాంపు కడప జిల్లా,ఒంటిమిట్ట మండలం, రాచపల్లి గ్రామంలోజిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో తిరుపతి లోని ప్రముఖ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే 155 మందికి కంటి పరీక్షలు చేశారు.వీరిలో 29 మందికి శుక్లాలు ఆపరేషన్ కీ ఎంపిక అయినారు 30 మందికి అద్దాలు కు ఎంపిక చేసారు, అపరేషన్, అద్దాలు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా, కడప జిల్లా ఇంచార్జ్ మరియు శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, మాట్లాడుతూ" సర్వేంద్రియనామ్ నయనం ప్రదానం "అన్ని అవయలకల్లా కన్ను ముఖ్యమని కంటి చూపు లేక ప్రతి ఒక్కరు బాధపడగూడదని వారికి కంటి చూపు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఫౌండేషన్ తరపున ఉచిత వైద్య శిబిరములు నిర్వహించడం జరిగిందన్నారు . ఈ కార్య క్రమములో లై షన్ ఆఫీసర్స్ ఆర్లగడ్డ అంజనరాజు, సంగరాజు శివరామరాజు, కోనేటిరవిరాజు, ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు రుద్రరాజు బానుప్రకాశరాజు మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ వెంకటేష్, టెక్నీషియన్స్ గిరిప్రసాద్, మంజునాథ్ మరియు గ్రామ పెద్దలు రాధాకృష్ణమరాజు, శివరాజు, మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 20న ఉచిత సంతాన సాఫల్య శిబిరం

**- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- అవోపా అధ్యక్షులు బైరిశెట్టి సునీల్ కుమార్, పచ్చిపులుసు ప్రవీణ**

ప్రజాభూమి, వేంపల్లె

ఈనెల 20వ తేదీన అవోపా, అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు బైరిశెట్టి సునీల్ కుమార్, పచ్చిపులుసు ప్రవీణ లు అన్నారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. కడప నగరానికి చెందిన ప్రముఖ సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ సామసుధ చే స్త్రీ లకు సంబంధించిన గైనిక్ సమస్యలకు ఉచిత వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలతో పాటు వేంపల్లె చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేలు ఇంచార్జీ యువనేత రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు బద్వేల్ యువనేత రితీష్ రెడ్డి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం పోరుమామిళ్లకు చెందిన మద్దు రాముడు 65 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా విజయమ్మ మరియు రితీష్ రెడ్డి, సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య నిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్థం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండలం తెలుగుదేశం నాయకులు భైరవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు - గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట




రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేసినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ఆదెం నారాయణ రెడ్డి, కళావతి దంపతులు వీరి కుమారుడు హేమకుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి రూ.50,116 రూపాయలు నగదు విరాళం అందజేశారని తెలిపారు. తిరుపతి జిల్లా, కొత్త కండ్రిగ గ్రామానికి చెందిన కంభం సుధాకర్ రెడ్డి, సంగీత దంపతులు, వీరి కుమారుడు వెంకటసుబ్బారెడ్డి, కుమార్తె నందితా రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 50,116 రూపాయలు విరాళము ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి ఆలయ ప్రదాన అర్చకులు కేసరిస్వామి, గండి దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి పాల్గొన్నారు.

## నారావారి పల్లెలో సబ్సిడీ ద్వారా వేరుశనగవిత్తనాలు పంపిణీ..!

**రెండవ విడతలో రైతులకు సబ్సిడీ ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ..**

**మందులు పిచికారి చేయడానికి సబ్సిడీ ద్వారారైతు సంఘాలకు డ్రోన్లను అందించిన: ఎమ్మెల్యే పులివర్తి నాని..**

ప్రజాభూమి, చంద్రగిరి:



మండల పరిధిలోని నారావారి పల్లెలో రైతులకు సబ్సిడీ ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని.ఎమ్మెల్యే నారావారి పల్లెకిరాగానే ఘనస్వాగతం పలికిన మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తినానిమాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులుపడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండవవిడతలో మారోసారిరైతులకు సబ్సిడీజిద్వారా వేరుశనగ ిత్తనాలు,మందులు పిచికారీలు చేయడానికి డ్రోన్ లను పంపిణీచేస్తున్నారన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యేఅన్నారు.చంద్రగిరి మండలానికిసుమారు502 క్వింటాల్వేరుశనగవిత్తనాలు నురాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు.రైతులకుక్వింటాల్ వేరుశనగ విత్తనాలు ధర 9600 రూపాయలుఅయితే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 3840, రైతుకు చెల్లించవలసినది 5760 రూపాయలుమాత్రమే అన్నారు.రైతులకు 30 కేజీలు వేరుశనగ విత్తనాలు ధర 2790 రూపాయలు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 1116 రూపాయలు, రైతుకు ఇచ్చే ధర 1674 రూపాయలుగా ప్రకటించినరాష్ట్రప్రభుత్వం.

రైతులు పడుతున్న సమస్యలుస్వయంగాఅడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చంద్రగిరి మండలంలో వ్యవసాయ యంత్రీకరణ పథకం ద్వారా రైతులకురాష్ట్ర ప్రభుత్వం 15 రకాల వ్యవసాయ పనిముట్లుమంజూరుచేస్తున్నది అన్నారు.

## విద్యార్థిని హత్య కేసు చేధింపు నిందితుడు నరేష్ అరెస్ట్

**- వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ సస్పెన్షన్**

**- నిందితుడు కుటుంబానికి ప్రభుత్వ పథకాలు రద్దు, ఆస్తుల జప్తుకు సిఫార్సు చేసినట్లు ఎస్పీ వెల్లడి**

ప్రజాభూమి, అనంతపురము



ఇటీవల దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసును అనంతపురం పోలీసులు చేదించారు. నిందితుడు నరేష్ ను అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనంతపురం నగర పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ చెందిన తన్మయి అదే కాలనీకి చెందిన నరేష్ తో గత మూడు నెలల నుంచి తన్మయికి పరిచయం ఉంది. నెల క్రితం నుంచి వీధి మధ్య ప్రేమ వ్యవహారం నడిచింది. ఈ నేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవాలని తన్మయి ఒత్తిడి తెచ్చింది. అప్పటికి నాలుగు సంవత్సరాల క్రితం నరేష్ కు పెళ్లి కావడంతో, తాను రెండో పెళ్లి చేసుకోలేనని తన్మయిని ఒప్పించే ప్రయత్నం చేసినప్పటికీ ఆమె ఒత్తిడి తేవడంతో విసిగిపోయాడు. గత నాలుగు రోజుల క్రితం ఆమెను నమ్మించి, వారు తరచూ కలుసుకునే కూడేరు మండల పరిధిలోని కూడేరు పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని మణిపాల్ స్కూల్ వెనకవైపునకు బైక్లో తీసుకెళ్లాడు. అక్కడ తలపై రాతితో కొట్టి చంపి తగలబెట్టేశారు. పోస్టుమార్టం రిపోర్టులో ఈమేరకు వివరాలు ఎల్లాడైనట్లు ఎస్పి పేర్కొన్నారు. కాగా, తమ బిడ్డ తన్మయి కనిపించలేదని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఓ యువకుడిపై అనుమానం ఉందని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు . ఈ సందర్భంలోనే కూడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి దారుడు హత్య గురైన సంఘటన వెలుగు చూసింది. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. దీనిపై టిడిపి అధినేత మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వ్యక్తం చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. దీంతో ఈ కేసుపై దృష్టి సారించిన ఎస్పీ జగదీష్ మిస్సింగ్ కేసు వివరాలను పోలీస్ ఆన్లైన్లో చుట్టుపక్కల జిల్లాలకు పంపించారు. ఈ సందర్భంలో అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు ఎస్పి గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేశారు . పోలీసులు ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో వారిలో ఒకడైన నరేష్ తానే అమ్మాయిని హత్య చేసినట్లు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో కేసు పురోగతిలో నిర్లక్ష్యం వహించినందుకు వన్టౌన్ సీఐ రాజేంద్ర యాదవ్ ను సస్పెండ్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అలాగే నింది తిరిగి సంబంధించిన ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేయాలని, ఆ కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఫాస్ట్ ట్రాక్కోర్టులో వెంటనే కేసును విచారించి శిక్ష పడేలా చేస్తామని ఎస్పీ తెలిపారు.

## ఐతేపల్లి - రంగంపేట రోడ్డు విస్తరణ 'పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.!.

ప్రజాభూమి ,చంద్రగిరి:



చంద్రగిరి మండల పరిధిలోఐతేపల్లి నుండి రంగంపేటవరకు రోడ్డు విస్తరణపనులన మంగళవారంఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు.ఎమ్మెల్యే ఐతే పల్లి గ్రామానికి చేరుకోగానేకూటమిప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఐతేపల్లి మెయిన్ రోడ్ నుండి పులిత్తివారిపల్లి వరకు స్వయంగా వెల్లి రోడ్డుపనులను పరిశీలించారు. రోడ్డు విస్తరణలో నష్ట పోతున్నబాధితులు వారిసమస్యనుఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత30సం" లుతర్వాతఐతేపల్లి – రంగంపేట రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నామని, ప్రజలకు తెలియ జేశారు.గతపాలకులు స్వార్ధ రాజకీయాల కోసం పనులు చేపట్టలేదు.రోడ్డు విస్తరణ చేస్తే మన ఊరు,మన పంచాయతీబాగుంటుంది అన్నారు. ఇల్లునష్టపోతున్న వారందరికీ న్యాయం చేస్తానని‌ఎమ్మెల్యేపులివర్తి నాని తెలిపారు.

## వాసవి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజు బధిర విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ పుట్టినరోజు సందర్భముగావారు అష్టైశ్వర్యములతోఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటూ వారి జన్మ దినమును స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ నందు బధిర విద్యార్థులతో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ సహకారముతో స్వీట్, హాట్స్, పండ్లు పంచి పుట్టిన రోజు కార్యక్రమమును జరుపుకోవడం జరిగినది,ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్:లింగం పూర్ణచంద్రరావు,సెక్రటరి: మోటపోతుల కిషోర్ బాబు, ట్రెజరర్: దారా సుబ్బారావు, రీజియన్ చైర్ పర్సన్ నారాయణం వెంకటేశ్వర్లు, రీజియన్ సెక్రటరి: సూరే కేశవరావు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు: గుర్రం రామారావు, మాజీ సెక్రటరి: పెసల సుబ్రహ్మణ్యం, పువ్వాడ మల్లికార్జునరావు, స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రధానోపాధ్యా యురాలు: అనిత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడము జరిగినది.

## శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ అవార్డు ప్రధానం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణం లోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థిని జి కౌసల్య భాయ్ ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా స్థాయిలో 594/600 సాధించి షైనింగ్ స్టార్స్ కు ఎంపిక అయింది 9-06-2025 తేదీన పెళ్లూరు లోని సాయిబాబా సెంట్రల్ స్కూల్ ఒంగోలు కు 4 కేయం లో జరిగిన అభినందన కార్యక్రములో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా ఒంగోలు ఎమ్మెల్యే దామచెర్ల జనార్దన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెడల్ మరియు? 20,000/- నగదు అందుకోవటం జరిగింది. ఈ అవార్డ్ రావడం పట్ల శ్రీ సాయి చైతన్య హై స్కూల్ సెక్రటరీ అండ్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం నివాస్ కరెస్పాండెంట్ శ్రీ ఎం.చంద్ర శేఖర్ మరియు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందనలు తెలియ చేశారు

## కాటమరాజు దేవస్థానానికి దారిని ఏర్పాటు చేయాలని కోరిన పిఎల్‌పి యాదవ్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శ్రీ వేణుతల కాటమరాజు ఆలయ పరిధి ఏ మేరకు ఉంటుందో సర్వే జరిపి తీర్మానించమనియు, వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు వచ్చే రోజులు ముందున్నందున ఇప్పుడున్న గుండంచర్ల దారిలో ఆలయంకు వెళ్ళే దారి మూసుకుపోతుందని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో కొత్తగా దారిని ఏర్పాటు చేయవలసిందిగా మార్కాపురం డి ఎఫ్ ఓ కి విన్నవించడమైనది..డిఎఫ్ఓ తగు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ రేంజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ లకు తెలిపారు. అంతకు ముందు రేంజి కార్యాలయంలో డి ఆర్ ఓ నాగరాజు అధికారులతో చర్చించడమైనది.

## జోగల కాలనీలోవైభవంగా గంగమ్మ జాతర..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి పాతపేట జోగల కాలనీ నందు సప్తగిరి యూత్ ఆధ్వర్యంలో గంగమ్మ జాతరను మంగళవారం వైభవంగా నిర్వహించారు.జాతర సంద ర్భంగా సోమవారం రాత్రి స్వర్ణముఖి నదిలో మట్టిని తీసుకొచ్చి గంగమ్మ ప్రతిమను చేసి పసుపు కుంకుమలతో, పుష్పాలతో శింగారించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయంగ్రామస్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి, అంబలి పోసి మొక్కులు తీర్చుకున్నారు. జాతరసందర్భంగాభక్తులు ,గ్రామస్తులు, అధికసంఖ్యలోపాల్గొని అమ్మవారినిదర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు,యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## 17 వరకు శ్రీ మిట్ట గంగమ్మ జాతర..!ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరిలో వెలసిఉన్న శ్రీ మిట్టగంగమ్మఆలయంలో మంగళవారం నుండి ఈ నెల 17వ తేదీ వరకు శ్రీ మిట్ట గంగమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జాతర సందర్భంగా మంగళవారం ఉదయం గణపతి పూజ, పుణ్యహ వచణం, రక్షాబంధనం నిర్వహించిరి. అనంతరం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం గావించి, పట్టువస్త్రములు కట్టి, బంగారం ఆభరణాలు, సువాసనలు వెదజల్లే పుష్పాలతో శింగారించి, ధూప, దీప, నైవేద్య, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం కొడి స్తంభం పూజలు నిర్వహించి, జాతర సందర్భముగా దీపం వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా ఆకుతోట వీధి పుర ప్రజలచేశక్తి రాయిఅభిషేక పూజ అనంతరం శ్రీ ధర్మరాజుల ఆలయం నుంచి చాటింపు సారె అమ్మవారికి సమర్పిస్తారు. ఇందులోభాగంగాప్రతిరోజు అమ్మవారికి ఉదయం అభిషేకం నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం భక్తులు వేషాలు వేసుకొని అమ్మవారినిదర్శించుకుంటారు.బుధవారం బైరాగి వేషం , గురువారం బండవేషం, శుక్రవారం దొరవేషం, శనివారం తోటి వేషం, ఆదివారం మాతంగి వేషం, సోమవారం ఉదయం సున్నపు కొండలు వేషం, సున్నపు నీళ్ళు అభిషేకం, మంగళవారం పేరంటాళ్ళ వేషం,రాత్రి విశ్వరూప దర్శనంతో జాతర కార్యక్రమం ముగిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు కాపు వీధి సునీల్, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బు స్వామి, అలంకరణ నిర్వాహకులు ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవ సేవగా హెల్పింగ్ హార్ట్స్:కల్లుపల్లి సురేంద్ర రెడ్డి..!

ప్రజాభూమి ,చంద్రగిరి:(తిరుపతి)




మానవ సేవయే మాధవ సేవగా హెల్పింగ్ హార్ట్స్ తమ కార్య కలాపాలను నిర్వహిస్తున్నదని హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి, ట్రెజరర్ అడ్రాయిట్ ప్రణీత్ రెడ్డిలు తెలిపారు. తిరుపతి, రేణిగుంట వద్దనున్న తూకివాకం సమీపంలోని ఆశ్రయ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిర్వహాకులు శోభారాణి, రమేష్ లకు మంగళవారం హెల్పింగ్ హార్ట్స్ సభ్యులు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లుపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తమ హెల్పింగ్ హార్ట్స్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇకపై ప్రతినెల 10వ తేదీ అనాధ ఆశ్రయాలు, వృద్ధాశ్రమాలు, ప్రత్యేక పునరావాస కేంద్రాలు, ఆసుపత్రులు వంటి చోట్ల తమ హెల్పింగ్ హార్ట్స్ అక్కడి వారికి అవసరమైన వాటిని అందజేస్తామని తెలిపారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజంలో నిరాదరణకి గురైన మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాధలకు మీకు చేతనైనంతలో మీకు దగ్గర్లో ఉన్న ప్రాంతాల్లోని వారికి సహాయం చేయగలనని కల్లుపల్లి సురేందర్ రెడ్డి, అడ్రాయిట్ ప్రణీత్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంజనా మొబైల్స్ లోకేష్ రెడ్డి, విన్ టివి తిరుపాల్, వార్త జయశంకర్, ఇప్పుడు మునిచంద్రా రెడ్డి, రామూర్తి, కల్లుపల్లి శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.



## కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ గా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుమల తిరుపతి అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో స్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 - 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 04 - 4.30 గం.ల మధ్య కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేశారు. సాయంత్రం 4.30 - 6.30 గం.ల మధ్య శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం జరిగింది.వాహన సేవలో డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లాకు మీ హయాంలో ఏమి అభివృద్ధి చేశారని పర్యటిస్తున్నారు

**మీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నిలువునా మోసపోయారు**
**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి బహిరంగ లేఖ రాసిన డాక్టర్ ఏలూరి**

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి పట్టణంలో గల పొగాకు వేలం కేంద్రం పరిశీలనకు వచ్చుచున్న నేపథ్యంలో బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మంగళవారంఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.. గత ఐదేళ్ల పాలనలో ప్రకాశం జిల్లాలో ఏమి అభివృద్ధి చేశారని,మళ్లీ ప్రజలను నిలువునా మోసం చేయడానికేనా!ఈ పర్యటన అని విమర్శించారు..ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఒక ప్రకాశం జిల్లా వాసిగా ఒక పొగాకు రైతు కుటుంబ ప్రతినిధిగా,కొన్ని ప్రశ్నలు మీకు వినిపించాల్సిన అవసరంఉందనిభావిస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్లు పాలనలో ఉన్నప్పుడు ప్రకాశం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు,వాటి అమలుపై ఇప్పటికీ విస్తృత స్థాయిలో అసంతృప్తి ఉందని తెలిపారు..ఇప్పటికైనా మీరు తగిన విధంగా సమాధానం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.. ప్రకాశం జిల్లాకు వెన్నుపోటు పొడిచిన కారణంగా మీ పార్టీకి ప్రజలు'ఓటుపోటు పొడిచారని తెలిపారు..మీ పాలనలో ప్రకాశం జిల్లాకు మీరు ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు...ప్రకాశం,కడప, నెల్లూరు జిల్లాల జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తిగా పూర్తిచేశామంటూ మీరు చెబుతున్న మాటలకు ఆధారం ఏమిటన్నారు..ఈ ప్రాజెక్టు పరిదిలో రైతులకు ఇవ్వాల్సిన ఆర్ %ఉ%ఆర్ ప్యాకేజీ ని ఎందుకు ఇవ్వలేకపోయారు? అసలు వెలిగొండను పూర్తి చెయ్యకుండానే జాతికి అంకితం చేసి ప్రజలను, రైతులను మీరు ఎందుకు అవమానించాంన్నారు.. పొగాకు,మిర్చి, పత్తి,కందులు, సుబాబుల్ వంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర ఎందుకు కల్పించలేదు... అంతేకాకుండా పంట నష్టపరిహారం ఇవ్వకుండా వారిని నష్టాల్లోకి ఎందుకు నెట్టారు.. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను ఎందుకు పట్టించు కోలేదు?కనిగిరి నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు..దర్శి నియోజకవర్గం దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ప్రయత్నించాల్సిన సమయంలో అది మరో ప్రాంతానికి తరలిపోవడాన్ని ఎందుకు అడ్డుకోలేక పోయారన్నారు..
రాయపట్నం పోర్టును పూర్తిగా అభివృద్ధి చేయకుండా ఎందుకు వదిలేశారు..ప్రకాశం జిల్లాలో ఒక్క రోడ్డు నిర్మాణం కూడా ఎందుకు చేయలేకపోయారు మార్కాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని మధ్యలోనే ఆపేసి ఇప్పుడు దాని బాధ్యతను కూటమిపై నెట్టడం ఎంతవరకూ న్యాయమైందన్నారు...ఇప్పుడు మళ్లీ పొదిలి కీ వస్తూ "రైతు పరామర్శ" అంటూ మాటలతో పరవశం కలిగించగలరేమో కాని,ప్రజలు మాత్రం ప్రశ్నలతో సిద్ధంగా ఉన్నారన్నారు..ఈ ప్రశ్నలకు మీరు సమాధానం చెప్పని యెడల,ప్రజల తీర్పే మీకు తగిన సమాధానంగా నిలుస్తుందని భావించగలరని బిజెపి రాష్ట్ర నాయకుడు డా. ఎలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## విద్యుత్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపుర టౌన్ లో విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు: ఈరోజు అనగా మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 36 బృందాలుగా విడిపోయి సుమారు 1351 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో విద్యుత్ మీటర్ లేకుండా అనధికారికంగా వాడుతున్న 13 మందిపై డైరెక్ట్ టాపింగ్ కేసులు రాయడం జరిగింది.విద్యుత్ సర్వీసు ఉండి కూడా అదనపులోడు వినియోగిస్తున్న 30 మందిపై అడిషనల్ లోడ్ కేసులు మరియు ఒక కేటగిరి ఉండి మరియొక కేటగిరిలో వాడుతున్న వారిపై మాల్ ప్రాక్టీ కేసులు రాయడం జరిగింది. మొత్తము 58 కేసులకు గాను ఒక లక్ష 97 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ప్రి.వి. నాగేశ్వరరావు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, , ఒంగోలు ఉషారాణి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ( ఎస్. సియా నాయక్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం గిద్దలూరు పాలెం వివిధ మండలాల విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**-మొక్కలు నాటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన అభిమానులు**

ప్రజాభూమి,హిందూపురం టౌన్



పట్టణంలో టిడిపి నాయకులు, బాలయ్య అభిమానుల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలయ్య నివాసం వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, బాలయ్య పీఏలు వీరయ్య, బాలాజీ, సీనియర్ నాయకులు నాగరాజులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే టిడిపి నాయకుల సౌజన్యంతో రక్తదాన శిబిరం, ఆరోగ్య శిబిరం, పేదలకు అన్నదానం, పాలు బెడ్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహల్లి ఆనంద్ కుమార్ సౌజన్యంతో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదే విధంగా సూగూరు అంజనేయస్వామి దేవాలయంలో బాలయ్య అభిమానులు ప్రత్యేక పూజలు చేయించి అదే విధంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పద్మశ్రీ ఘంటసాల కళామందిర్ కమిటీ ఆధ్వర్యంలో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, శ్రీకంఠపురం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్ ఆధ్వర్యంలో గంగమ్మ దేవాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ హరికృష్ణ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దీనికి తోడు మైనార్టీ నాయకులు అబూబకర్, కౌన్సిలర్ రాఘవేంద్రల ఆధ్వర్యంలో సాయి సదన్ విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బాలయ్య అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677